ప్రజాశక్తి

గురువారం 25 సెప్టెంబర్ 2025 5 అనంతపురం

భూసేకరణను వేగవంతం చేయండి

కలెక్టర్ ఓ.ఆనంద్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబంధిత ఆర్డీవోలు, తహశీల్దార్లతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే, ఏపీ జెన్కో, ఏపీఐఐసి, ట్రాన్స్ కో, సోలార్ పార్కులు, నేషనల్ హైవే 544డి పేజ్ 1, 2, నేషనల్ హైవే 42, 67, ఆర్.అండ్.బికి సంబంధించి చేపట్టాల్సిన భూసేకరణ, భూ బదలాయింపులపై సమీక్ష చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూ బదలాయింపులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు కేశవనాయుడు, వసంతబాబు, తిప్పేనాయక్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఎస్.హెచ్.పీడీ తరుణ్ పాల్గొన్నారు.

అవగాహనతో ఎయిడ్స్ నివారణ : కలెక్టర్

ఎయిడ్స్ బాధితులకు నిరంతర అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా వారిని ఆరోగ్య వంతంగా ఉంచడంతో పాటు, వ్యాధి వ్యాప్తి చెందకుండా ఆపవచ్చని కలెక్టర్ ఓ.ఆనంద్ తెలియజేశారు. జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం మినీ మీటింగ్ హాల్ లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి బాధితులను గుర్తించి వారికి మెరుగైన వైద్యసేవలు అందించేలా వైద్యశాఖ అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధిగ్రస్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా॥ ఈబి.దేవి మాట్లాడుతూ హెచ్ఐవి పరీక్షా కేంద్రాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని వారికి జిల్లాలో మొబైల్ ఐసీటీసి వ్యాన్ ను ఏర్పాటు చేసి చికిత్సలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ శివ శంకర్, జిల్లా లేప్రసీ, ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి డా॥జయలక్ష్మి, పంచాయతీ అధికారి నాగరాజ నాయుడు, డిసిహెచ్ఎస్ ఇన్ ఛార్జి డాక్టర్ ఎల్లప్ప, ప్రభుత్వ వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఈసారీ ఐఎబి లేనట్టేనా.?

సీజన్ ముగింపుకొచ్చినా నిర్ణయం లేదు..

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వ్యవసాయానికి అత్యంత ప్రధానమైనది నీరు. ఈ నీటిని ఏ సమయంలో పంటలకు విడుదల చేయాలనేది నిర్ణయించేది సాగునీటి సలహామండలి (ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు) సమావేశంలోనే. ఈ ఏడాది నీటి లభ్యత జిల్లాలో ఏ విధంగా ఉండనుంది. ఏ పంటలకు ఏ సమయంలో నీరు విడుదల చేయాలని ఈ సమావేశంలో నిర్ణయిస్తారు. దానికి అనుగుణంగా ముందస్తుగా ఆయకట్టు రైతులకు తెలియజేయడం జరుగుతుంది. దానికి అనుగుణంగా రైతులు పంటలు సాగు చేసుకుంటారు. సాధారణంగా ఈ సమావేశం ఆగస్టు నాటికి పూర్తవుతుంది. జులై నుంచి నీళ్లు రావడం జరుగుతుంది. ఈసారి కూడా తుంగభద్రకు ముందస్తుగా నీళ్లొచ్చాయి. జిల్లాకు నీటిని తీసుకోవడంలోనే కొంత ఆలస్యమైంది. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ మరమ్మతు పనుల కారణంగా వారం ఆలస్యంగానే నీళ్లు తీసుకున్నారు. అప్పటి నుంచి నిరంతరాయంగా నీళ్లు వస్తున్నాయి. వచ్చిన నీటిని ఏ రకంగా సద్వినియోగం చేసుకోవాలన్న దానిపైనే ఇప్పటికీ జిల్లాలో ప్రణాళిక లేకుండానే ముందుకు సాగుతోంది.

తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ, గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ కు నీటిని విడుదల చేస్తున్నారు. దానికింద ఆయకట్టు సాగవుతోంది. దిగువనున్న మిడ్ పెన్నార్ దక్షిణ, ఉత్తర కాలువల పరిస్థితిపై ఇప్పటికీ అయోమయం కొనసాగుతూనే ఉంది. ఎప్పటి వరకు నీళ్లు వస్తాయన్నది కూడా ప్రశ్నార్థకంగానే ఉంది ఎందుకంటే తుంగభద్ర డ్యామ్ లో నీటి నిలువ సామర్థ్యం పూర్తి స్థాయిలో లేదు. అక్కడి క్రస్టు గేట్లు భద్రత రీత్యా 80 టిఎంసిల వరకే నీటిని నిలువ చేసే అవకాశముంది. అంతకు మించి ఉన్న దాన్ని దిగువకు వదిలేస్తుండటంతో వర్షాలు ఎక్కువొచ్చి నీరు అధికంగా వచ్చినా ఆశించినంత ప్రయోజనం లేదు. సాధారణం కంటే ఈసారి నీళ్లు తక్కువే వచ్చే అవకాశముంది. ఇప్పటి వరకు 17 టిఎంసిల వరకు నీళ్లొచ్చాయి. ఇంకా ఎంత అన్నది చూడాల్సి ఉంటుంది.

తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ కింద మొత్తం ఆయకట్టు 2.84 లక్షల ఎకరాలుంది. ఇందులో 1.45 లక్షల ఎకరాల ఆయకట్టు అనంతపురం జిల్లా పరిధిలోనే ఉంది. ఇందులో ఈ ఏడాది 85 వేల ఎకరాల ఆయకట్టుకు నీరివ్వాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని ఉన్నారు. ఈ ప్రతిపాదనలకు సాగునీటి సలహా మండలిలో తీర్మానం చేయాల్సి ఉంటుంది. కాని ఇంతటి కీలకమైన సమావేశమే ఇప్పటికీ జరగకపోవడం శోచనీయం.

పట్టించుకోని నేతలు

జిల్లాలో ఆ సీజన్ లో పంటల సాగు, ప్రజల తాగునీటి అవసరాలకు నిర్ణయించాల్సిన కీలకమైన ఐఎబి సమావేశం ఇంత వరకు జరగకపోయినా నేతలెవరూ పట్టించుకోకపోవడం లేదన్న విమర్శలున్నాయి. ఇప్పటికే వైసిపి, సిపిఎంతోపాటు రైతు సంఘాల నాయకులు ఈ సమావేశం నిర్వహించాలని అధికారులకు వినతిపత్రాలు అందజేసియున్నారు. పాలకుల్లో చలనం కలుగలేదన్న విమర్శలున్నాయి. ఈ నెలతో ఖరీఫ్ సీజన్ ముగుస్తోంది. రబీ ఆరంభమవుతోంది. ఇప్పటికే నీటి కేటాయింపులపై స్పష్టత లేకపోతే రైతుల పరిస్థితి ఏమిటన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో మొత్తం అధికారపార్టీ నేతలే ఉన్నా ఒక్కరూ నీటి అవసరం ప్రాధాన్యత గురించి పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఆవాజ్ నాయకులు

ఆవాజ్ ఆధ్వర్యంలో అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆవాజ్ ఆధ్వర్యంలో అనాథ మృతదేహానికి బుధవారం నాడు అంత్యక్రియలు నిర్వహించారు. మంగళవారం అనంతపురంలో రైల్వే ఫీడర్ రోడ్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఒక వ్యక్తి మరణించారు. వన్ టౌన్ పోలీసులు గుర్తించి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మరణించిన వ్యక్తి ముస్లిం అయిన తెలియడంతో పోలీసులు ఆవాజ్ నాయకులను సంప్రదించారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు వలి, గరీబ్ కా దర్ ట్రస్ట్ జిలానీలు ఈద్గా ముతవల్లి షకీల్ తో మాట్లాడి మృతుని అంత్యక్రియలను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు ఇర్ఫాన్ ఇస్మాయిల్, ఫక్రు, హ్యూమన్ రైట్స్ హబీబ్ ఇమామ్, హారిస్, రషీద్ భాజి సాబ్, మున్నా, వన్ టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పి-4పై శిక్షణ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

పి-4పై ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ, మండలస్థాయి అధికారులకు బుధవారం శిక్షణ ఇచ్చారు. ఎంపిపి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలన్ సాహెబ్ మాట్లాడుతూ పి-4 బంగారు కుటుంబాల ప్రక్రియ మండలంలో వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ శ్రీదేవి, మండల విద్యాధికారి రాముడు, ఉపాధిహామీ పథకం ఏపీవో విజయభారతి పాల్గొన్నారు.

'గ్రామాల్లో పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-అనంతపురం

సాగు చేసిన ప్రతి రైతుకూ అవసరమైన యూరియా అందిస్తామని అనంతపురం మండల వ్యవసాయ అధికారి ఎ.వెంకట కుమార్ తెలియజేశారు. కొడిమి, నరసనాయని కుంట గ్రామాల్లో బుధవారం నిర్వహించిన పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడాలని తెలియజేశారు. సాగు వివరాలను పంట నమోదు చేసుకోవాలన్నారు. జిప్సం కావాల్సిన రైతులు రైతుసేవా కేంద్రాల్లో సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి మల్లికార్జున, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కక్షలతో జీవితాలునాశనం : ఎఎస్పీ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

కక్షలు, కార్పణ్యాలతో జీవితాలను నాశనం చేయొద్దని తాడిపత్రి ఎఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి సూచించారు. పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడులో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామంలో అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. ఏవైనా సమస్యలున్నా వాటికి చట్ట పరిధిలో పరిష్కార మార్గాలు ఆలోచించాలన్నారు. ప్రతి సమస్యకూ గొడవే పరిష్కారం అనుకుంటే అందరూ జైల్లో ఉంటారన్నారు. సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దవడుగూరు సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐ ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎఎస్పీ

పనులకు ఆటంకం పేరుతో వర్కర్ పై కేసు..!

రాత్రంతా పనిచేసినా కార్మికునికి దక్కని గుర్తింపు - కార్పొరేషన్ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

అనంతపురం నగరం కలెక్టరేట్ వెనుక భాగంలో ఉన్న ఆర్ఎంహెచ్ హైస్కూల్ వాటర్ ట్యాంక్ పైప్ లైన్ వెల్డింగ్ పనుల రాత్రంతా మేలుకుని పనులు చేయించిన వర్కర్ పైనే కేసులు పెట్టించిన ఘనత అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లో చోటు చేసుకుంది. పనులకు కల్పించారని ఆరోపిస్తూ ఏకంగా పోలీసులకు ఫిర్యాదు చేయడం విస్మయానికి గురి చేస్తోంది. గతంలో ఫిట్టర్ గౌరీ శంకర్ కమలానగర్ లోని బ్రెస్ సర్కిల్ సమీపంలో కుళాయి మరమ్మతులు చేస్తూ పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వైరు తగిలి గాయపడ్డారు. మూడు నెలలు చికిత్సలు పొంది ఇప్పుడే కోలుకున్నారు. వర్కర్ కం ఫిట్టర్ గా పనిచేసే గౌరీ శంకర్ కార్పొరేషన్ అధికారుల సూచన మేరకు ఆర్ఎంహెచ్ వాటర్ ట్యాంకులో సోమవారం రాత్రంతా మేలుకుని పగిలిన పైపులైన్ కు వెల్డింగ్ పనులు చేశారు. మంగళవారం వేకువజామున వరకు పని చేసి 75 శాతం పూర్తి చేశాడు. ఇక 25 శాతం పనులు మిగిలున్నాయి. కాగా వెల్డర్ మంగళవారం ఉదయం ఉరవకొండలో పైపులైన్ మరమ్మతులకు వెళ్లడంతో పని నిలిచిపోయింది. మంగళవారం సాయంకాలం సూపరింటెండెంట్ ఇంజినీర్ రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్ తో కలిసి ఆర్ఎంహెచ్ వాటర్ ట్యాంక్ లీకేజీ పనులను పరిశీలించారు. అర్ధాంతరంగా పనులు నిలిచి ఉండటం గమనించి కారణమేమిటని ట్యాప్ ఇన్ స్పెక్టర్ తో ఆరా తీశారు. వెల్డర్ రాని కారణంగా పనులు నిలిచిపోయాయని ఆయన తెలియజేశారు. పనులు నిలిపేసి వెళ్లిన వెల్డర్ రాకుంటే మరొకరిని పిలిచి పనులు చేయించాలి కానీ, నీటి సరఫరాకు ఇబ్బంది కలిగేలా వ్యవహరించటం తగదని అధికారులు హెచ్చరించారు. దీంతో ట్యాప్ ఇన్స్ పెక్టర్ మహబూబ్ బాషా మరో వెల్డర్ ను మాట్లాడి పనులు చేయించేందుకు తీసుకొచ్చారు. అంతకుముందు పనులు చేసిన వెల్డర్ విషయం తెలుసుకుని సంబంధిత అధికారితో మాట్లాడారు. కార్పొరేషన్ లో క్రమం తప్పకుండా తాను పనులు చేస్తున్నానని, బిల్లులు ఆలస్యంగా ఇస్తున్నా సర్దుకుంటున్నానని తెలియజేశారు. రాత్రంతా పని చేసినా గుర్తించకుండా ఉన్న కొద్దిపాటి పని కోసం ఇతరులను పిలిపించడం సరికాదని ట్యాప్ ఇన్స్ పెక్టర్ కు తెలిపారు. ఈ సమయంలో ఆ పనులు చేసేందుకు వచ్చిన మరో వెల్డర్ చేయకుండానే వెనుదిరిగారు. వర్కర్ కం ఫిట్టర్ గౌరీ శంకర్ పనులు జరగకుండా అడ్డుకున్నాడంటూ ఉన్నతాధికారులకు ట్యాప్ ఇన్స్ పెక్టర్ ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఆదేశాలు మేరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో గౌరీశంకర్ పై ఫిర్యాదు చేశారు. కాగా ఈ విషయంపై ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్ ప్రజాశక్తితో మాట్లాడారు. వర్కర్ కు పనిపై భయం ఉండాలని మాత్రమే ఫిర్యాదు చేశామని, కేసు నమోదు కాలేదని చెప్పుకొచ్చారు.

మంగళవారం రాత్రి పని చేస్తున్న వర్కర్ కంఫిట్టర్ గౌరీశంకర్

అధికారుల తీరుపై సిఐటియు ఆగ్రహం

విధి నిర్వహణలో ప్రాణాపాయ స్థితి ఎదుర్కొని అంకితభావంతో పనిచేసే కార్మికులపై సహృదయంతో వ్యవహరించాల్సింది పోయి కేసులు పెట్టేలా పోలీసులకు ఫిర్యాదు చేయటం ట్యాప్ ఇన్స్ పెక్టర్ కు తగదని సిఐటియు నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. వర్కర్ కం ఫిట్టర్ గౌరీ శంకర్ పై కేసు నమోదు చేశారన్న సమాచారం తెలియడంతో సిఐటియు నేతలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నేతలు మాట్లాడుతూ సోమవారం ఉదయం నుంచి రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్ వద్దన ఉన్న వాటర్ ట్యాంకులో పైపులైన్ మరమ్మతు పనులు ప్రారంభమై రాత్రంతా కొనసాగాయన్నారు. అంకితభావంతో పనిచేసే కార్మికుడిపై ట్యాప్ ఇన్స్ పెక్టర్ ఉన్నతాధికారులకు లేనిపోనివి చెప్పడం సరికాదన్నారు. ఉన్నతాధికారులు వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలన్నారు.

డీలర్లకు అధునాతన ఈ-పాస్ మిషన్లు

జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

ఈ-పాస్ మిషన్లు పంపిణీ చేస్తున్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు అధునాతన ఈ-పాస్ మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు. బుధవారం అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిర్ లో ఆత్మకూరు, కూడేరు, గార్లదిన్నె మండలాలకు సంబంధించిన చౌక ధరల దుకాణ డీలర్లకు కొత్త ఈ పాస్ మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆండ్రాయిడ్ మైక్రో కంట్రోలర్ ఆధారిత, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ గుర్తింపు, టచ్ స్క్రీన్ ఇంటర్ ఫేస్ డేటా ప్రాసెసింగ్ కలిగిన కొత్త ఈ-పాస్ మిషన్ల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు కొత్త ఈ-పాస్ మిషన్లు 27వ తేదీలోగా అందజేస్తామని, అందుకు సంబంధించిన శిక్షణను విజన్ టెక్ ఇంజినీర్ల ద్వారా ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఒ వెంకటేశ్వర్లు, డీలర్లు పాల్గొన్నారు.

ఎంపీ ఆదేశాలు బేఖాతర్..!

తీరని ఆర్టీసీ బస్సు సమస్య

రాత్రి బస్సును పునరుద్ధరించాలని ఎంపీ, ఎమ్మెల్యేను కోరుతున్న ప్రజలు (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి-యల్లనూరు

తాడిపత్రి వయా యల్లనూరు, సింహాద్రిపురం వరకు గత కొన్నేళ్లుగా రాత్రి సర్వీసుగా తిరుగుతున్న బస్సును ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. ఆ బస్సు సర్వీసును పునరుద్ధరణ చేయాలని చాలా రోజుల నుంచి ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నా వారి నుంచి స్పందన కరువైంది. ఇటీవల అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ యల్లనూరులో పర్యటించారు. ఈ సమయంలో తాడిపత్రి నుంచి యల్లనూరుకు సాయంత్రం 6గంటల తరువాత బస్సులు లేవని, దీని వల్ల విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారంటూ పలువురు ఎంపీ ఎదుట వాపోయారు. ఈ బస్సును పునరుద్ధరించాలంటూ ప్రజలు కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ వెంటనే అక్కడి నుంచే ఆర్టీసీ ఆర్ఎంకు ఫోన్ చేసి రాత్రి బస్సును పునరుద్ధరించాలని తెలియజేశారు. ఎంపీ ఆదేశించినా ఇప్పటి వరకు ఆ బస్సు పునరుద్ధరణ నోచుకోలేదు. ఎంపీ చెప్పినా ఆర్టీసీ అధికారులు పట్టించుకోకుండా ఉండడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

యూరియాను పరిశీలిస్తున్న ఎడిఎ

862.23 టన్నుల యూరియా రాక

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాకు కోరమాండల్ కంపెనీకి చెందిన యూరియా బుధవారం 862.23 టన్నులు వచ్చినట్లు ఎడిఎ జీఎం అల్తాఫ్ అలీఖాన్ తెలిపారు. అందులో మార్క్ ఫెడ్ కు, రైతు సేవా కేంద్రాలకు 336 టన్నులు, ప్రయివేటు డీలర్లకు, మన గ్రోమోర్ సెంటర్లకు 526.23 టన్నులను జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పంపిణీ చేస్తామని తెలియజేశారు.

'ఓట్ల దొంగలు గద్దె దిగాలి'

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

సంతకాలు సేకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-రాయదుర్గం

'ఓట్ల దొంగలు గద్దె దిగాలి' నినాదంతో బుధవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జి గౌని ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. పట్టణంలోని రాజీ సత్రం, ప్రైవేటు బస్టాండ్, వినాయక కూడలి, తదితర ప్రాంతాల్లో ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలి. ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఈసీపై ఉంది. కానీ ఎన్నికల సంఘం ప్రధాని మోదీ చేతిలో బందీ అయ్యిందన్నారు. దీంతో దేశ ప్రజల ఓటు హక్కు కాపాడటం కోసం పోరాటం చేయాల్సిన అవసరం వచ్చిందన్నారు. సిబిఐ, ఈడి, ఆదాయపు పన్ను విభాగం, రిజర్వ్ బ్యాంకు, స్టాక్ ఎక్స్చేంజ్ లాంటి వ్యవస్థలు మోదీ గుప్పెట్లో బీజేపీ కోసం పని చేస్తున్నాయన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీ కోసమే పనిచేస్తుందన్న విషయాన్ని రాహుల్ గాంధీ కర్ణాటకలోని మహదేవపుర నియోజకవర్గం, మహారాష్ట్ర ఎన్నికల్లో జరిగిన అక్రమాలతో ప్రజల ముందు బయటపెట్టారన్నారు. ఎన్నికల సంఘం బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న వాళ్ల ఓట్లను తొలగించడంతో పాటు బీజేపీకి అనుకూలంగా దొంగ ఓట్లను నమోదు చేసిందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా బీజేపీ ఎలక్షన్ ఏజెంట్ గా పని చేస్తుందని, కావున ఓట్ చోరీపై దేశ వ్యాప్త పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అక్టోబర్ 15వ తేదీ వరకు కాంగ్రెస్ తలపెట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి, తమతో కలిసి పోరాటం చేయాలని రాష్ట్ర ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు వడ్డే జయన్న, అశోక్, మనోహర్ రెడ్డి, బాషా, వసంత్ గౌడ్, మహబూబ్ బాషా, రవీశ్, హనుమంతరెడ్డి, శ్రీనివాసులు, తిప్పేస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణాలకు రూ.150 కోట్లు ఇవ్వండి : సునీత

ప్రజాశక్తి-రాప్తాడు

నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా జీరో అవర్ లో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గానికి నిధులు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికీ చాలా చోట్ల రోడ్ల సమస్యలు పరిష్కరించినా ఇంకా కొన్ని చోట్ల రోడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందన్నారు. అనంతపురం సమీపంలోని టమోటా మండీ దగ్గర నుంచి కనగానపల్లి మీదుగా శిరగ చెట్టు వరకూ, తగరకుంట నుంచి ఎగువపల్లి, తగరకుంట నుంచి నూతిమడుగు, ఈనాడు కార్యాలయం దగ్గర నుంచి చిగిచెర్ల వరకూ ప్రధాన రోడ్లు వేయాల్సి ఉందన్నారు. యాలేరు, తగరకుంట గ్రామాల మధ్యలో రోడ్డు పనులు ప్రస్తుతం ప్రారంభించినా, నిధులు లేక ఇంకా సుమారు 15 కిలోమీటర్ల రోడ్డు పనులు ఆగిపోయాయన్నారు. వీటితో పాటు నియోజకవర్గంలోని ఇతర రోడ్ల నిర్మాణాలకు సుమారు రూ. 150 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రొటోకాల్ ఇప్పుడే గుర్తొచ్చిందా..?

ప్రజాశక్తి-అనంతపురం

నాలుగేళ్లకు పైగా మేయర్ గా కొనసాగుతున్న మహమ్మద్ వసీంకు ప్రొటోకాల్ ఇప్పుడే గుర్తొచ్చిందా అంటూ పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు ప్రశ్నించారు. నగరంలోని అర్బన్ టిడిపి కార్యాలయంలో బుధవారం బొమ్మినేని శివ, పిఎల్ఎన్.మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న మీడియా సమావేశం నిర్వహించి ఇటీవల ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పై మేయర్ వసీం చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తుంటే సంతోషించాల్సింది పోయి.. విషం చిమ్ముతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వంలో మేయర్ ఎవరో కూడా ప్రజలకు తెలియదన్నారు. ఏ పని ప్రారంభించాలన్నా.. అనంత వెంకట్రామిరెడ్డి మాత్రమే ప్రారంభించేవారన్నారు. మీరు ఎమ్మెల్యే ఇంటికెళ్లి సంతకాలు చేసేందుకు పరిమితమయ్యారన్నారు. ప్రొటోకాల్ గురించి మాట్లాడుతున్న మీకు ప్రొటోకాల్ ఇచ్చిందే ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. దగ్గుపాటి

విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

మీలాగా దొడ్డి దారిలో పదవిలోకి రాలేదని.. ఎన్నికలకు 40 రోజుల ముందు వచ్చి 23 వేల ఓట్ల మెజార్టీతో గెలిచి.. ఎమ్మెల్యే అయ్యారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో మేయర్ గా పని చేస్తే.. మీరు ప్రారంభోత్సవాలు చేసుకుని మీ గొప్పలుగా చెప్పుకున్నారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మున్సిపాల్టీలో పెత్తనం చేస్తున్నారని అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు.

అధికారిపై సస్పెన్షన్ ఎత్తేయండి

ప్రజాశక్తి-అనంతపురం

వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.సుభాష్ చంద్రబోస్ పై తక్షణమే సస్పెన్షన్ ఎత్తేయాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి(ఆర్పిఎస్) అధ్యక్షులు డా. పోతుల నాగరాజు బుధవారం ఓ ప్రకటనలో సిఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిజాయితీగా పని చేసే బలహీన వర్గాల ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం తగదన్నారు. తెలిసో తెలియకో తన వ్యక్తి గత ఖాతాలో పోస్ట్ చేసినందుకు ఇంత పెద్ద శిక్ష వేయడం సరికాదన్నారు. ఇలాంటి చర్యలతో ప్రభుత్వ ఉద్యోగుల్లో అభద్రతాభావం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు.

సమాజ సేవతోనే వ్యక్తిత్వ వికాసం

ఎన్ఎస్ఎస్ డేలో ప్రముఖులు

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని వైద్య కళాశాలకు చెందిన సుశ్రుత ఆడిటోరియంలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ 56వ దినోత్సవం, మెడికల్ కళాశాల 25వ సిల్వర్ జూబ్లీ ఎన్ఎస్ఎస్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం.విజయశ్రీ, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కెఎల్.సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజానికి సేవ చేయడం ద్వారా మంచి వ్యక్తిత్వం, క్రమశిక్షణ, సత్సంబంధాలు కలిగి ఉండేలా విద్యార్థులు తయారవుతారన్నారు. ప్రపంచంలో మార్పు రావాలంటే ఆ మార్పు మనతోనే ప్రారంభం అవ్వాలన్నారు. సుపరింటెండెంట్ మాట్లాడుతూ అనంత వైద్య కళాశాలకు చెందిన 50 మందికి పైగా విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి అవార్డులు సొంతం చేసుకోవడం గర్వకారణం అన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ఉత్తమ వాలంటీర్లకు సర్టిఫికెట్, మెడల్, జ్ఞాపిక అందజేశారు. ప్రిన్సిపల్, సూపరింటెండెంట్‌తో పాటు వైస్ ప్రిన్సిపల్ ఆచార్య షారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, ఆచార్య డాక్టర్ ఎం.శంకర్, ఆచార్య డాక్టర్ శంషాద్‌బేగం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ బెనెడిక్ట్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన గోపీచందలను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఎన్ఎస్ఎస్‌లో సేవలందించి రాష్ట్రపతి అవార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు ఈ నెల 30వ తేదీ ఉద్యోగ విరమణ చేయబో తున్న సందర్భంగా 2022వ బ్యాచ్ వైద్య విద్యార్థులు జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ సరళ, సూపర్ స్పెషాలిటీ కార్డియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ చంద్ర బోస్, డాక్టర్ నరేంద్రనాయక్, డాక్టర్ చైతన్య, డాక్టర్ పునర్జీవన్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ నరసింహనాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ఆర్ట్స్ కళాశాలలో..

నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ 56వ దినోత్సవం నిర్వహించారు. ప్రధాన వక్తగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత, కేంద్ర యువజన శాఖ కార్యాలయ విభాగంలో మై భారత్ రాష్ట్ర కోఆర్డినేటర్ బి.భరత్ పాల్గొన్నారు. భరత్ మాట్లాడుతూ కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ విద్యార్థులకు కల్పిస్తున్న అవకాశాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ అంటే జాతీయ సేవ, దేశభక్తికి ప్రతీక అన్నారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ క్యాంపుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణుప్రియ, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డా. టి.జితేంద్ర, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం.విష్ణు ప్రకాష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎం.బాలాజీనాయక్, డా. బి.నాగభూషణం, డా. డి.సు గప్ప, శ్రీనివాసులు, నాగార్జున పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : పట్టణంలోని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మల్లికార్జున అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.చిక్కబొమ్మప్ప ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.శ్రీధర్ విద్యార్థుల్లో సామాజిక సేవ పట్ల అవగాహన కల్పించారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ జగన్నాథం, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్ట్ ఫైబర్ నెట్ సేవలు సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-గుంతకల్లు

ఆక్ట్ ఫైబర్ నెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్

పట్టణంలోని శేఖర్ డిజిటల్ కమ్యునికేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆక్ట్ ఫైబర్ నెట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రమాదేవి సూచించారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో బుధవారం ఆక్ట్ ఫైబర్ నెట్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా తహశీల్దార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆమె మాట్లాడుతూ నేడు సాంకేతికత పెరిగి ప్రభుత్వ సేవలు సైతం ప్రజలకు త్వరితగతిన అందుతున్నాయన్నారు. ఆక్ట్ ఫైబర్ నెట్ వీడియో ఆపరేటింగ్ జిఎం సుబ్బారావు మాట్లాడుతూ ఆక్ట్ ఫైబర్ నెట్ వర్క్ సేవలను ఇప్పటివరకు ఎపి, తెలంగాణలోని 24 ప్రధాన నగరాల్లో ఏర్పాటు చేశామన్నారు. రాయలసీమలో తిరుపతి తర్వాత శేఖర్ డిజిటల్ కమ్యునికేషన్ ఎండి మాధవరావు చొరవతో గుంతకల్లులో ఈ సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో ఆక్ట్ ఫైబర్ నెట్ వీడియో ఎంజిఎంలు సుకేష్, ప్రసాద్‌రెడ్డి, సిటీ కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

హెచ్ఐవిపై అవగాహన

ప్రజాశక్తి-నార్పల

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, జిల్లా మాస్ ఎడ్యుకేషన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే హెచ్ఐవి, ఎయిడ్స్ సంక్రమణ, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలి, ఎఆర్‌టి మందులను సూచించారు. వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపవద్దన్నారు. క్షయ, సుఖ వ్యాధులు, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ జగన్నాథ్‌రెడ్డి, ఓఆర్‌డబ్ల్యు లక్ష్మీదేవి, పీఈ ఆదిలక్ష్మి, రాణి పాల్గొన్నారు.

నార్పలలో హెచ్ఐవిపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

రాయదుర్గం : పట్టణంలోని మాస్ ఎడ్యుకేషన్ సొసైటీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ సహకారంతో వార్డ్ సచివాలయ సంక్షేమ కార్యదర్శి శ్రీనివాసులు, ఆనంద్ ఆధ్వర్యంలో పట్టణంలోని మొలకల్మూర్ రోడ్డు, మారెమ్మ గుడి రోడ్డు ప్రాంతంలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే ఎయిడ్స్ వ్యాధిపై కరపత్రాలు పంపిణీ చేశారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్, సుఖవ్యాధులు, క్షయ, డ్రగ్స్, మాదకద్రవ్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ, అకౌంటెంట్ లోకేష్, ఆశా కార్యకర్త లక్ష్మీదేవి, మాస్ ఎడ్యుకేషన్ సొసైటీ సిబ్బంది, ఔట్ రీచ్ వర్కర్స్ సుధ, ఇందిరమ్మ, పీర్ ఎడ్యుకేటర్స్ పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి శిక్షణ

పామిడి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో తేజోశ్న ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి స్వర్ణాంధ్ర విజన్-ఏ 2047లో భాగంగా జీరో పావర్టీ పి-4 కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ అశ్వర్థమనాయుడు, ఎఎస్ఒ, రీసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలి

అనంతపురం : ఆర్డీటీ సంస్థ విదేశీ నిధులకు సంబంధించిన ఎఫ్‌సిఆర్‌ఎను కేంద్రం ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాలని రాజీవ్ కాలనీ టిడిపి నేత రసూల్ విజ్ఞప్తి చేశారు. నగరంలోని రాజీవ్ కాలనీ పంచాయతీ పరిధిలోని మరాఠా కాలనీవాసులతో కలిసి బుధవారం ఫెర్రర్ విగ్రహం ముందు సేవ్ ఆర్డీటీ కార్యక్రమం నిర్వహించారు. మరాఠా కాలనీకి అభివృద్ధికి ఆర్డీటీ ఎంతో చేసిందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పాటుపడదాం

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంపిడిఒ రంగనాయకులు కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం పంచాయతీ పురోగతి, సూచనలు, సలహాలు, తదితర అంశాలపై ఎంపిడిఒ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పటిష్టాత్మకంగా మండలాలు, గ్రామాల అభివృద్ధితో పాటు వైద్యం, తదితర 8 థీమ్స్‌తో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి అధికారి ప్రతి గ్రామంలో అభివృద్ధి కోసం సమాచారం పొందుపరచాలన్నారు. ప్రతి అధికారి ఆయా స్కీంలపై అవగాహన కలిగి ఉండాల న్నారు. ప్రతి గ్రామం సమాచారం పొందుపరచాలన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలతో సమావేశం

రాప్తాడు : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం గుర్తింపు పొందిన అన్ని రాజకీయాల పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించా రు. నూతన ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు, తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో నియోజక వర్గంలోని ఎఇఆర్ఒ లు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు, సీనియర్ సహాయకులు (ఎన్నికలు), ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

శరవేగంగా రోడ్డు పనులు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

కంబదూరు నుంచి పేరూరు వరకూ రోడ్డు సరిగా లేకపోవడంతో ప్రజలు, వాహనదారులు చాలా ఇబ్బందులు పడేవారు. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చొరవతో 14 కి.మీ మేర రెండు వరుసల రహదారి పనులను రూ. 23 కోట్ల వ్యయంతో చేపట్టారు. ఈ బీటీ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రోడ్డు పూర్తయితే కంబదూరు నుంచి పేరూరు వరకూ ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు తొలగిపోతాయి.

వైసిపి రాష్ట్ర సమావేశానికి హాజరైన 'అనంత'

తాడేపల్లిలో పెద్దిరెడ్డితో అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం : వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి బుధవారం విజయవాడలోని తాడేపల్లి కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో జగన్ పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం అనంత వెంకటరామిరెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి పలు అంశాలపై చర్చించారు. జిల్లా నుంచి సమావేశానికి వెళ్లిన వారిలో మెట్టు గోవిందరెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, తలారి రంగయ్య, సాకే శైలజనాథ్, పెద్దారెడ్డి, వైవి. వెంకటరామిరెడ్డి ఉన్నారు.

జగన్‌ను కలిసిన రఘునాథ్‌రెడ్డి

నార్పల : వైసిపి అధినేత వైఎస్. జగన్మోహన్‌రెడ్డిని బుధవారం తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి నిట్టూరు రఘునాథరెడ్డి వైసిపి స్టేట్ అడ్మిన్ ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి కలిశారు.

కమిషనర్ వైఖరిపై ఆర్డీ అసహనం

ప్రజాశక్తి-గుంతకల్లు

కమిషనర్ నయీమ్‌అహ్మద్‌తో మాట్లాడుతున్న ఆర్డీ నాగరాజు

మున్సిపల్ కమిషనర్ నయీమ్‌అహ్మద్ పనితీరుపై మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ నాగరాజు అసహనం వ్యక్తం చేశారు. కమిషనర్‌పై వచ్చిన ఆరోపణలపై బుధవారం ఆర్డీ విచారణ చేపట్టారు. ఆయన కమిషనర్ ఛాంబర్‌లో ఉండగా విలేకరులు వెళ్లి పట్టణంలో పారిశుధ్యం పనులు సక్రమంగా జరగడం లేదని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవడం లేదని, ప్రశ్నిస్తే సరైన సమాధానం ఇవ్వడం లేదని పలు అంశాలు ఆర్డీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆర్డీ కమిషనర్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మీడియా సహకారం ఉంటేనే తాము చేసిన అభివృద్ధి పనులు ప్రజలు, ప్రభుత్వానికి తెలుస్తాయని హితవు పలికారు. కమిషనర్‌పై వచ్చిన ఆరోపణలపై పారదర్శ కంగా విచారణ చేస్తామని ఆర్డీ తెలిపారు. ఛాంబర్‌లో అసిస్టెంట్ కమిషనర్ మల్లెల లక్ష్మీదేవి, మేనేజర్ ఎం.రాధ, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.ఇంతియాజ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

'అనంతలక్ష్మీ'లో ముందస్తు దసరా వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం

దసరా వేడుకల్లో పాల్గొన్న అనంతలక్ష్మీ ఛైర్మన్ అనంత రాముడు

నగర శివారులోని అనంతలక్ష్మీ ఇంటర్నేషనల్ పాఠశాలలో బుధవారం ముందస్తు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతలక్ష్మీ విద్యాసంస్థల ఛైర్మన్ అనంత రాముడు, కరస్పాండెంట్ రమేష్ నాయుడు ముఖ్యఅతిథులుగా హాజర య్యారు. ముందుగా అనంత రాముడు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరాముడు మాట్లాడుతూ భారతీయ సంప్రదా యాల గురించి విద్యార్థులకు తెలియజేయడం కోసం విద్యాసంస్థల్లో ఇలాంటి కార్యక్రమాలు విధిగా నిర్వహించాల న్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థుల సంప్రదాయ వేషధారణలు, సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో పాఠశాల సిఇఒ నరసింహా రావు, హెచ్ఎం శాలిని, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

'గేట్స్'లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

ప్రజాశక్తి-గుత్తి

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు

పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025 ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన హ్యాకథాన్ గొప్ప కార్యక్రమం అన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు హ్యాకథాన్‌లో పాల్గొని పునరుత్పాదక శక్తి, అగ్రికల్చర్, స్మార్ట్ వెహికల్స్, క్లీన్ అండ్ గ్రీన్ టెక్నాలజీ, స్పేస్ టెక్నాలజీలకు సంబంధించిన వాటిలో పరిష్కారాలు చూపాలని ప్రభుత్వం కోరింద న్నారు. విద్యార్థుల ఆలోచనలను ఈ నెల 30వ తేదీ లోపు సమర్పించాలని కోరారు. ఇందులో భాగంగా గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగం విద్యార్థుల ఎంపిక కార్యక్రమం నిర్వహించి రెండు టీమ్‌లను స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వికె.పద్మావతమ్మ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శోభా మంత్రి, ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్, ఎఒ ఇంతియాజ్‌బాషా, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఫుట్‌బాల్ టోర్నమెంట్

గుత్తి : గౌతమీపురి ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్డీటీ, రైల్వే ఇనిస్టిట్యూట్ సంయుక్తంగా ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకూ పట్టణంలో అంతర్రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు గుత్తి ఆర్ఎస్ రైల్వే ఇనిస్టిట్యూట్ క్రీడా మైదానాన్ని సిద్ధం చేశారు. విజేత జట్టుకు ట్రోఫీ, మెడల్స్‌తో పాటుగా రూ. 50వేలు, రన్నర్స్‌కు రూ. 25వేలు ప్రైజ్ మనీ ఇస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. గుత్తి ఆర్ఎస్‌కు చెందిన సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు వసంత్‌కుమార్(ప్రేమ్), సురేష్‌బాబు(ఫుట్ బాల్ సూరి) జ్ఞాపకార్థం మిత్ర బృందం నిర్వహిస్తున్న టోర్నమెంట్‌లో ఎపితో పాటు కర్నాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి భారీ జట్లు పేర్లు నమోదు చేసుకున్నాయని గౌతమీపురి ఫుట్‌బాల్ అసోసియేషన్ తెలిపింది.

పంటకోత ప్రయోగాలపై శిక్షణ

గుత్తి : స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో బుధవారం క్షేత్రస్థాయి సిబ్బందికి పంట కోత ప్రయోగాలపై శిక్షణ ఇచ్చారు. ఎడిఎ ఎం.వెంకటరాముడు, ఎఒ ముస్తాక్ అహ్మద్, ఎఎస్ఒ శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించి రాష్ట్రీయ, జాతీయ స్థూల ఆదాయాన్ని అంచనా వేసేందుకు, పంటల వారీగా ప్రభుత్వ నిర్ణయాలు తీసుకోవడంలో పంటకోత ప్రయోగాలు ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్ కె సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్పీ కార్యాలయం ప్రారంభం

ఎఐబీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న శ్రీరాములు

అనంతపురం సిటీ : నగరంలోని శాంతినగర్‌లో బుధవారం ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ(ఎఐబీఎస్పీ) కార్యాలయాన్ని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.శ్రీరాములు ప్రారంభించారు. శ్రీరాములు మాట్లాడుతూ ఎఐబీఎస్పీ ఆంధ్ర, తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో వ్యాపించి ఉందన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి జిల్లాలోని ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. దక్షిణ భారతదేశంలో బీసీలే ముఖ్యమంత్రులు అయ్యేలా, కృషి చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల నాయకత్వం పెరిగేలా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పోతులయ్య, నారాయణస్వామి, ఎఐబీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆనంద్, ప్రదీప్, ఓబులేసు, ఆదినారాయణ, లక్ష్మీ, వెంకట్రాముడు, సుధాకర్, బహుజన భీమసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రామాంజనేయులు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న సిడిపిఒ లక్ష్మీప్రసన్న

కళ్యాణదుర్గం టౌన్ : కుటుంబమంతా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిఒక్కరూ ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలని సిడిపిఒ లక్ష్మీప్రసన్న సూచించారు. మండలంలోని ఎర్రంపల్లి గ్రామంలో బుధవారం పోషణ మాసోత్సవం నిర్వహించారు. సిడిపిఒ మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా వుంటేనే బిడ్డ ఆరోగ్యంగా వుంటుందన్నారు. గర్భం దాల్చినప్పటి నుంచి తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. శిశువులు వయస్సుకు తగ్గట్టు బరువు ఉన్నారో లేదో ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ రామ్మోహన్, అంగన్‌వాడీ కార్యకర్త శారద, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎపిఒ తులసిప్రసాద్

'ఉపాధి' కూలీల సంఖ్య పెంచండి

పుట్లూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని ఎపిఒ తులసి ప్రసాద్ టిఎలకు సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎపిఒ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో ఉపాధి పనులు కల్పించాలన్నారు. అందులో భాగంగా ఫారం పాండ్లు తవ్వాలని, కూలీలకు కనీస వేతనం రోజుకి రూ. 300 వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. ఇంకుడు గుంతలు, కొత్తగా హార్టికల్చర్ జాబితా తయారుచేయాలన్నారు. సమావేశంలో ఈసీ అంజన కుమార్, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు, బిఎఫ్‌టిల పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తరాదు : ఎస్ఇ

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని సూపరింటెండెంట్ ఇంజినీర్ రామ్మోహన్‌రెడ్డి ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న స్పాట్ డెలివరీ ట్యాంకులు, ఆర్వో ప్లాంట్లు, ఇఎస్ఎల్ఆర్ ట్యాంకులను బుధవారం ఆయన పరిశీలించారు. వివిధ కాలనీల్లో కొళాయిల ద్వారా జరుగుతున్న తాగునీటి సరఫరాను పర్యవేక్షించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అమెనిటిస్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా, డిఇఇ హేమచంద్ర కుమార్, ఎఇ గోవిందప్ప పాల్గొన్నారు.

పి-4పై అవగాహన సదస్సు

పుట్లూరు : స్థానిక ఐకెపి కార్యాలయంలో బుధవారం పి-4పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా బంగారు కుటుంబాలను ఎంపిక చేయడం, వారికి అవసరాలు ఏమున్నాయో కనుక్కొని వారి కుటుంబాలను దత్తత తీసుకోవడం, వారి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హుండీలోని కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

హుండీ లెక్కింపు

ఆత్మకూరు : మండలంలోని పంపనూరు గ్రామంలో వెలసిన శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ హుండీని బుధవారం ఈవో బి.బాబు ఆధ్వర్యంలో అనంతపురం డివిజన్ పర్యవేక్షణ అధికారి వన్నూరుస్వామి పర్యవేక్షణలో లెక్కించారు. ఈవో మాట్లాడుతూ 3 నెలలకు గానూ రూ. 11,31,235 ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, వీరభద్ర, భ్రమరాంబ సేవా సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్త మృతికి నివాళి

బ్రహ్మసముద్రం : మండలంలోని ఎరడికెర గ్రామ అంగన్వాడీ కార్యకర్త లింగమ్మ(53) బుధవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ రామాంజనమ్మ తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఐసిడిఎస్ సెక్టార్ లీడర్లు తిప్పేరమ్మ, సుజాత, అనిత, త్రివేణి, అంగన్వాడీ కార్యకర్తలు భాగ్యమ్మ, సత్యవతి, యశోద, మంగమ్మ, శాంతి, సంతోషమ్మ, మంజుల ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ లింగమ్మ ఐసిడిఎస్ కంబదూరు ప్రాజెక్టు క్రింద 2007 ఫిబ్రవరిలో అంగన్వాడీ కార్యకర్తగా బాధ్యతలు చేపట్టారన్నారు. సుమారు 18 ఏళ్ల పాటు మాతా శిశు సంక్షేమ శాఖకు ఎనలేని సేవలందించారన్నారు. ఆమె మృతి బాధాకరమన్నారు. ఆమె మృతి పట్ల ఐసిడిఎస్ సిడిపిఒ లక్ష్మీప్రసన్న సంతాపం తెలిపారు.

లింగమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్, కార్యకర్తలు

కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగులు

కళ్యాణదుర్గం టౌన్ : ఇటీవల నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆనంద్‌ను బుధవారం కళ్యాణదుర్గంలో పని చేసే వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారుల ఫోరం సభ్యులు చల్లా కిషోర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంజునాథ్, భాస్కర్

కలెక్టర్ ఆనంద్‌ను కలిసి దుర్గం ఉద్యోగులు

'మహానందరెడ్డీ.. నోరు అదుపులో పెట్టుకో'..

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహా

ప్రజాశక్తి-అనంతపురం

నా హత్యకు కుట్ర పన్నారంటూ వైసిపి బహిష్కృత నేత మహానందరెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలుగు యువత నాయకులు తీవ్రంగా స్పందించారు. నగరంలోని అర్బన్ టిడిపి కార్యాలయంలో తెలు గు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహా, ఇతర నాయకులు మీడియాతో మాట్లాడారు. నువ్వు రౌడీ షీటర్ కాబట్టే పోలీసులు చట్ట ప్రకారం స్టేషన్‌కు పిలిపించారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇదే పోలీస్ స్టేషన్‌కు ఎన్నిసార్లు వచ్చావో గుర్తు లేదా అని ప్రశ్నించారు. పోలీసులు నిన్ను స్టేషన్‌కు పిలిపిస్తే.. దాని వెనుక దగ్గుపాటి ఉన్నారని.. హత్యకు కుట్ర చేస్తున్నారని చెప్పడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీతో ఉన్న వ్యక్తిగత కక్షల వల్ల మీ అన్న ప్రసాద్‌రెడ్డిని ఎవరో హత్య చేస్తే అందులో దగ్గుపాటి పాత్ర ఉందని ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ కేసులో దగ్గుపాటి పాత్ర లేదని న్యాయస్థానమే నిర్ధారించిందన్నారు. సూపర్ సిక్స్ బహిరంగ సభ, పార్కింగ్, ఇతర అవసరాల కోసం స్థలం వినియోగించిన భూమిలో పొలం, ఇతరత్రా వాటికి అధికారుల ద్వారా అంచనా వేయించి ఎమ్మెల్యే దగ్గుపాటి సొంత నిధులతో రూ.12 లక్షలు పరిహారం చెల్లించారని తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటిపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. సమావేశంలో టిడిపి ఎస్సీ సెల్ నాయకులు నాగార్జున, శివ, ఎస్టీ సెల్ నాయకులు జయరామ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బాలుడి భవిష్యత్తుకు 'ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్' చేయూత

ప్రజాశక్తి-రాయదుర్గం

గుమ్మఘట్ట మండలంలోని చెరువుదొడ్డి గ్రామానికి చెందిన బోయ రంజిత, ఈశ్వర్ దంపతులకు 10 నెలల కుమారుడు ఉన్నాడు. ఆ బాలుడు పచ్చకామెర్ల వ్యాధి బారిన పడడంతో స్వధర్మ సేవ ఛారిట బుల్ ట్రస్ట్ దాతల నుంచి విరాళాలు రూపంలో రూ. 21వేలు సేకరించి చికిత్స చేయించారు. దీనికి తోడు జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో బాలుడు అనంతపురంలోని సర్వజన ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొంది కోలుకున్నాడు. ఆ బాలుడి భవిష్యత్తు అవసరాలకు ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఛారిటీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించి రూ. 36,300 సేకరించారు. ఆ మొత్తాన్ని బాలుడు తల్లి రంజిత పేరిట గుమ్మఘట్ట పోస్టాఫీస్‌లో జమ చేశారు. దానికి సంబంధించిన పత్రాలను బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సిఐ జయానాయక్ చేత బాలుడి తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో స్వధర్మ సేవా ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మనోజ్, ఎర్రిస్వామి, రామాంజి, రమేష్, నవీన్, గంగాధర్, ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ టీం సభ్యులు బషీర్, యశ్వంత్, నగేష్, విజయ్ పాల్గొన్నారు.

బాలుడి తల్లికి పత్రాలు అందిస్తున్న సిఐ జయానాయక్

రైలు ఢీకొని యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణ శివారులో బళ్లారి-రాయదుర్గం రైలు మార్గంలో 51వ కిలోమీటర్ మైలురాయి వద్ద బుధవారం ఓ యువకుడు ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు.. సోమలాపురం వైపు నుంచి హోసన్ వెళ్ళున్న గూడ్స్ రైలు పట్టణ సమీపంలో వస్తుండగా అదే సమయంలో మండలంలోని కొంతానపల్లి గ్రామానికి చెందిన చిత్తయ్య ట్రాక్ దాటే ప్రయత్నం చేశాడు. ఇంతలో అతడిని రైలింజిన్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని వెంటనే అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మట్కా నిర్వాహకులు అరెస్ట్

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలో మట్కా నిర్వహిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కె.సురేష్ తెలిపారు. పట్టణంలోని ఎస్సీ కాలనీలో నివాసం ఉండే మాతంగి రాము, మాతంగి ఎల్లమ్మ, బెస్త రామాంజనేయులు మట్కా రాస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. వారి నుంచి రూ. 25,300 నగదు, మట్కా చీటీలు స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. మట్కా నిర్వాహకులపై కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ నాగమణిక్యం, హెడ్ కానిస్టేబుల్ నీలకంఠారెడ్డి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా మా కక్షీదారురాలు అయిన యర్రగుంట్ల నాగానందన కుమారి భర్త: వై. వేణుగోపాల్ డోర్.నెం.6-4- 53- 1, 1వ క్రాస్, మారుతీ నగర్, అనంతపురం గారికి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెంబర్ :8065/2001తేది:12-09-2001 వెలుగు వెంకటలక్ష్మీ భర్త: వి. ప్రభాకర్, మంజునాథ హొటల్, సుభాష్ రోడ్డు, అనంతపురం మరియు డాక్యుమెంట్ నెంబర్: 6201/2004 తేది:24-06-2004 ఎం.సంపత్ కుమార్ తండ్రి ఎం.కుళ్ళాయప్పా డోర్ నెం:15/258, కమలానగర్, అనంతపురం, గార్ల పేరుతో వున్న ఒరిజినల్ డాక్యూమెంట్లు బస్సు దగ్గర నుండి కళ్యాణదుర్గం రిజిస్టర్ ఆఫీస్ కి వెళ్తుండగా పోగొట్టుకొన్నారు. కావున తమ వద్ద ఒరిజినల్ లింకు పత్రములు నకలు మ్రాతమే వున్నవని తెలిపియున్నారు. ఈ విషయం గురించి కళ్యాణదుర్గం అర్బన్ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేసి వారి నుంచి ఒక సర్టిఫికెట్ పొంది ఉన్నారు.కావున ఎవరికైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి సదరి పత్రములు గురించి గానీ ఆక్షేపణలున్నచో ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల లోపల మాకు తెలుప గోరుచున్నాము.

షెడ్యూలు

అనంతపురం రిIIడి అనంతపురం సబ్IIడిIIకి చేరిన అనంతపురం నగర పాలక సంస్థ ఏరియాలోని ఆస్తి వివరం.

వార్డు: పాత -4, కొత్త - 10, **ప్రస్తుతం**- 15, **బ్లాక్**:15, **టి.ఎస్ నం.**1946 **పైకి ప్లాటు నంబర్స్**:27 మరియు 28, **ఎ. సి**:0.02.69, **హెచ్. ఎస్**:0.010 **డి/నం**:15- 471, Asst.No1001013302, H.S.C.No 7112101008925, 7112101200343, 7112101200344, 7112101200345 7112101200396, 7112101184902,

చెక్కుబంది:

తూర్పు :దేశాయి క్రిష్ణమూర్తి ఇతరులకు విక్రయించిన ప్లాటు, **దక్షిణం** : రోడ్డు, **పడమర** : కులుసుంబి గారు ఇతరులకు విక్రయించిన ప్లాటు, **ఉత్తరం** : కక్కసు రోడ్డు. **కొలతలు**: **తూర్పు-పడమర**:23 1/2 అడుగులు లేక 7.16 మీటర్లు, **ఉత్తరం -దక్షిణం**: 50 అడుగులు లేక 15.24 మీటర్లు.

పెరవలి శరత్ బాబు, అడ్వకేట్ , అనంతపురం.
సెల్:9440508551,8639444475

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..



మా ప్రియతమ నాయకులు, బడుగు,బలహీన వర్గాల
ఆశాజ్యోతి, మహోన్నమైన వ్యక్తిత్తం గల ప్రజా సేవకులు,
రాష్ట్ర అభివృద్ధికి ప్రతిక్షణం పాటపడుతున్న నిస్వార్థ ప్రజా
సేవకుడు మన రాష్ట్రముఖ్యమంత్రి వర్యులు
గౌ॥శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ,
ప్రజా సమస్యల పరిష్కారం కోసం
పరితపించే వ్యక్తిత్వం గల ప్రజా సేవకుడు
హిందూపురం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు
పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలక్రిష్ణ గారికి,
నాయకులకు, కార్యకర్తలకు, నిత్యం ప్రజా
సమస్యలను ఎలుగెత్తి చాటుతూ..
ప్రత్యామ్నాయవిధానాలు చూపిస్తూ.. ప్రజలను
చైతన్యవంతులను చేస్తున్న
"ప్రజాశక్తి" దినపత్రిక 45వ వార్షికోత్సవం
సందర్భంగా పత్రిక యాజమాన్యానికి,
విలేకరులకు, సిబ్బందికి
హృదయపూర్వక శుభాకాంక్షలు..

గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు.

పద్మభూషణ్
శ్రీ నందమూరి బాలక్రిష్ణ గారు
శాసనసభ్యులు, హిందూపురం

హిందూపురం నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

45వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధం

శ్రీ సత్యసాయి జిల్లా | గురువారం 25-09-2025 | 8 పేజీలు

హిందూపురం

అన్నింటా ప్రత్యేకం..!

రాజకీయంగా..
పర్యాటకంగా ప్రత్యేక
గుర్తింపు

విజేతల ప్రపంచం

సువర్ణ భారతి జూనియర్ కళాశాల

రైల్వే రోడ్డు, నేతాజి నగర్, హిందూపురం, సెల్:9493732620,9492936514

దీక్ష (సువర్ణ భారతి) జూనియర్ కళాశాల, పూలకుంట

లోటస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, పూలకుంట

సువర్ణ భాతి నీట్ మరియు ఐ.టి.ఐ అకాడమి పూలకుంట

లోటస్ పబ్లిక్ స్కూల్, జిటీఎం లే ఔట్, కొల్లకుంట, హిందూపురం. ఫోన్:891625749, 9440005039,

బైపిసి విద్యార్థులకు లాంగ్ టర్మ్ నీట్ విద్యాబోధన-మమ్మల్ని నమ్మండి మీ పిల్లలకు MBBS Seat గ్యారెంటి మాది ఎంతో మంది విద్యార్థులను Doctor లుగా మార్చిన అధ్యాపక బృందం.

కళాశాల ప్రత్యేకతలు :

ప్రారంభించినప్పటినుండి రాష్ట్రస్థాయి ర్యాంకులతో దూసుకుపోతున్న విశిష్ట విద్యాసంస్థ

- ప్రారంభం నుంచి జెఇఇ మెయిన్స్ ఎంసెట్, నీట్ కోచింగ్.
- డిజిటల్ క్లాసస్‌తో విద్యాబోధన, డే స్కాలర్ విద్యార్థలకు నైట్ స్టడీ అవర్స్.
- బాలబాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి, సీనియర్ అధ్యాపకుల పర్యవేక్షణలో స్టడీ అవర్స్.
- హాస్టల్ విద్యార్థులకు ఇంటి వాతావరణాన్ని మైమరిపించే రుచి, శుచికరమైన భోజనంతోపాటు మినరల్ వాటర్ సౌకర్యం.
- ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థుల పురోభివృద్ధిపై తల్లిదండ్రులతో సమావేశం.
- వారాంతరపు సమ్మిలిత పరీక్షలు నిర్వహించి తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను ఎస్ఎంఎస్ ద్వారా తెలియపరుచుట.
- ప్రతి తరగతి గదిలో పరిమిత సంఖ్యలో విద్యార్థులు. పట్టణ, పరిసర ప్రాంతాల విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం కలదు.
- ఉత్తమ విద్యాబోదన, క్రమశిక్షణ, వ్యక్తిగత శ్రద్ధ, నైతిక విలువలతో కూడిన విద్య సువర్ణభారతి దీక్ష బాలికల కళాశాలకే సాధ్యం.

బి.నీలకంఠారెడ్డి
ఎం.ఎస్.సి., ఎంఫిల్
ఛైర్మన్: సువర్ణ భారతి విద్యాసంస్థలు

విజయలక్ష్మి
వైస్ ప్రెసిడెంట్: సువర్ణ భారతి కళాశాల

టి.అనిల్ కుమార్
కళాశాల పరిపాలన అధికారి

వై.రవింద్రనాథ్‌రెడ్డి
ఎం.ఎస్.సి., బి.ఇడి., ప్రిన్సిపాల్

విలువలకు పట్టం... నాణ్యతలో నిత్యం... విద్యలో విభిన్నం... లోటోస్ ఎక్సలెన్స్ స్కూల్ అద్భుత సృష్టి

LOTUS SCHOOL OF EXCELLENCE
I.I.T- J.E.E., & NEET FOUNDATION CAMPUS
PULAKUNTA, HINDUPUR, ANANTAPUR, DT. PHONE: 9491007544.

- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంచే విద్యను బోదించడం.
- ఒత్తిడిలేని ఉల్లాసభరిత విద్యావిధానం, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి.
- ప్రతి వారం స్లిప్ టెస్టులు నిర్వహించి పిల్లల ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేయుట
- ఎల్‌కెజి, యుకెజిలలో ఆడియో,విడియో విధానంలో విద్యాబోదన, వీరి పై ప్రత్యేక శ్రద్ధ.
- అన్ని తరగతులకు డిజిటల్ విద్యా బోధన.
- అత్యాధునికమైన కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, రోబోటెక్ ల్యాబ్‌లతో విద్యార్థులకు శిక్షణ
- పిల్లల మానసిక, శారీరక వికాసానికి గేమ్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుట
- అహ్లాదకరమైన వాతావరణం, సువిశాల ఆట స్థలం.

పి.పి. సతీష్‌కుమార్
ఎం.ఏ., బి.ఇడి.
ప్రిన్సిపాల్

ప్రజీత్‌రెడ్డి
పాఠశాల డైరెక్టర్

బి. సూర్యనారాయణ
ఎం.ఏ., బి.ఈడి.,
ప్రిన్సిపాల్

99.58%
H.T.No:240310852509
B.Gagan Shyam Reddy

94.86%
Indra Vamsi

99.73%
T.Ganesh

2024 వ సంవత్సరంలో విడుదులైన జెఈఈ మెయిన్స్ ఫలితాలలో 99.73 99.58 94.86 వంటి పర్సేంటెల్ తో పాటు మొత్తం 24 మంది విద్యార్థులలో 12 మంది విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్ కి ఎంపికై హిందూపురం చరిత్రలో ఎవరూ ఇంత వరకు సాధించలేని ఫలితాలను సాధించారు. ఇంటర్ మిడియట్‌లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ శ్రేణి మార్కులు సాధించడంతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించి అందరి మన్ననలను పొందిన ఎకైక కళాశాల దాదాపు 25 సంవత్సరాలకు పైగా అధ్యాపక వృత్తితో పాటు జెఈఈ మెయిన్స్, జెఈఈ అడ్వాన్స్ పరీక్షలకు శిక్షణ ఇవ్వటంలో పేరు, ప్రక్యాతలు సాధించి బి.నీలకంఠ రెడ్డి ఎం.ఎస్.సి, ఎం.ఫీల్ గారిచే 2012లో స్థాపించిన విద్యా సంస్థ సువర్ణ భారతీ జూనియర్ కళాశాల. అనంతపురం అంచెలంచెలుగా దీక్షా జూనియర్ కళాశాల, లోటస్ సిబిఎస్ఈ స్కూల్, లోటస్ పబ్లిక్ స్కూల్ లను స్థాపించి, హిందూపురం పట్టణంతో పాటు పరిసర ప్రాంత విద్యార్థులకు తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయికి మించి విద్యనందిస్తు అందరి మన్నలను పొందుతున్న విద్యా సంస్థలు సువర్ణ భారతీ జూనియర్ కళాశాల, లోటస్ పాఠశాలు.

నాలెడ్జ్ హబ్ పాంచజన్య పాఠశాల

◆ విజ్ఞానం అందించేలా విద్యాబోధన.. ప్రారంభం నుంచే ప్రభంజనం సృష్టిస్తున్న విద్యార్థులు
◆ ప్రజాశక్తితో పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ప్రముఖులు

ప్రజాశక్తి-హిందూపురం

యాజమాన్యం పట్టుదల, అకుంటిత దీక్ష.. విద్యార్థుల ప్రతిభ కలిసి ఏటా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ నాలెడ్జ్ హబ్‌గా నిలుస్తోంది పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ హైస్కూల్. అధునాతన భవనాల్లో విద్యా బోధన చేస్తూ అందరికీ దిక్సూచిగా నిలుస్తోంది. విద్యార్థులు భవిష్యత్తులో అన్ని విధాలా మెరుగైన స్థానంలో ఉండేలా విజ్ఞానాన్ని అందించే పాఠాలు బోధిస్తూ పట్టణానికే తలమానికంగా విరాజిల్లుతోంది. ఏటా పదో తరగతిలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు తెలిపారు. ముందు గా ఆయన ప్రజాశక్తికి 45వ వార్సికోత్సవ శుభకాంక్షలు తెలిపారు. అంకితభావం, విలువలకు నిదర్శనం ప్రజాశక్తి పత్రిక అని కొనియాడారు. అలాగే పాఠశాల గురించి వివరిస్తూ.. తమ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తూ విద్యార్థులను ప్రయోజకులను చేస్తున్నామన్నారు. తన తల్లిదండ్రులైనా పరిగి సత్యనారాయణశెట్టి, తాయరమ్మల పేరుతో ట్రస్టు ఏర్పాటు చేసి 2002లో పాఠశాలను ప్రారంభించారు. 2008లో పదో తరగతి తొలి బ్యాచ్‌లోనే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించా రు. ఆ తర్వాత కూడా వారు క్రమశిక్షణ తో విద్యాభ్యాసం సాగించి ప్రస్తుతం దేశ, విదేశాల్లో డాక్టర్లు, ఇంజినీరింగ్, తదితర ఉద్యోగాలు చేస్తున్నారు. పాఠశాలలో 5వ తరగతి నుంచే ఐఐటిలో ఉత్తమ శిక్షణ ఇస్తున్నారు. ప్రతి వారం విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులను కేవలం చదువుకే పరిమితం చేయకుండా క్రీడలు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాల్లో సైతం భాగస్వామ్యులను చేస్తున్నారు. విజయవాడలో గతేడాది వరదలు రావడంతో పాఠశాల తరపున ముఖ్యమంత్రి సహాయ నిధికి పెద్ద ఎత్తున విరాళం అందించారు. కుల, మతాలకు అతీతంగా పాఠశాలలో అన్ని పండుగలు నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి ఉత్సవాల సమయంలో మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ప్రతి నెలా వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.

పాంచజన్య శ్రీనివాసులు
పాఠశాల అధ్యక్షులు

జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్‌ఫేర్‌ను ప్రారంభిస్తున్న జడ్జి

పాఠశాల ప్రత్యేకతలు..

విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కాకుండా అధునాతన పద్ధతిలో విద్యాబోధన. ఉపాధ్యాయులు తమ సొంత పిల్లల్లా గుర్తించి ఇంటిని తలపించేలా తరగతి గదిలో విద్యాబోధన చేయడం. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ చూపించడం. ప్రతి ఆదివారం డ్రాయింగ్, పెయిటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కరాటేలో శిక్షణ. మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ప్రతి రోజూ ఒక పిరియడ్ యోగాసనాలు సాధన.

ఐఐటి లక్ష్యంగా శిక్షణ..

ఐఐటి లక్ష్యంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు బోధించే విద్య అతని బంగారు భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఉంటుంది. ఐఐటిలో మంచి ర్యాంకులు సాధించడానికి 5వ తరగతి నుంచే ప్రత్యేక తరగతులు నిర్వహించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహిస్తున్నారు.

సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం

పాఠశాల తరఫున సామాజిక కార్యక్రమాలు నిర్వహించి అందులో విద్యార్థులను భాగస్వామ్యం చేసి సామాజిక భద్రతపై ఆలోచింపజేస్తున్నారు. ఏటా డెంగీ, మలేరియా, తదితర వ్యాధులు సోకకుండా పాఠశాల తరఫున ఉచితంగా హోమియోపతి మందులు అందిస్తున్నారు. పాఠశాల విద్యార్థులకే కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. వీటితో పాటు అన్ని సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నారు.

వరద బాధితుల కోసం సిఎం సహాయ నిధి కోసం సిఎం చంద్రబాబుకు చెక్కు అందిస్తున్న శ్రీనివాసులు

సేవా దృక్పథంతోనే పాఠశాల స్థాపన - పాంచజన్య శ్రీనివాసులు

సేవా దృక్పథంతోనే పాఠశాల స్థాపించాం. పాఠశాలలో, సత్యసాయి సేవా సమితి ఆశ్రమంలో ఉన్న విద్యార్థులందరికీ ఉచితంగా పుస్తకాలు అందిస్తూ విద్యా బోధన చేస్తున్నాం. వీరితో పాటు చదివించడానికి ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా, ఫీజులో రాయితీ ఇస్తూ విద్యా దానం చేస్తున్నాం. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించి సమజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంచుకోని దానికి తగ్గట్టు మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందంతో విద్యాబోధన చేస్తున్నాం. విద్యార్థులకు విద్యతో పాటు వారిని వ్యక్తిగతంగా గుర్తించి ఏ క్రీడలో రాణిస్తున్నారో అందులో మంచి శిక్షణ ఇస్తున్నాం. వివిధ శాఖల అధికారులను పిలిపించి అన్ని శాఖల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

పాఠశాలలోని యోగా కేంద్రంలో యోగా చేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ ..

స్నూకర్ ఆడుతున్న ఎమ్మెల్యే బాలయ్య

విద్యా ప్రమాణాల నిలయం 'ఎల్‌ఆర్‌జి'

◆ ఎన్‌సిసి శిక్షణ.. క్రీడలకూ ప్రాధాన్యం
◆ విద్యాసంస్థల సెక్రెటరీ వి.బాలసుందరం

ఉపాధ్యాయ బృందంతో విద్యాసంస్థల అధ్యక్షులు సుమంత్ రామ్మూర్తి

ఎల్‌ఆర్‌జి పబ్లిక్ స్కూల్‌లో నూతన భవనాలను ప్రారంభిస్తున్న విద్యాసంస్థల అధినేత సుమంత్ రామ్మూర్తి

ప్రజాశక్తి-హిందూపురం

ఎల్‌ఆర్‌జి విద్యాసంస్థలు అత్యున్నతస్థాయి విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణకు నిలయంగా నిలిచాయని ఆ విద్యాసంస్థల సెక్రెటరీ వి.బాలసుందరం పేర్కొన్నారు. ఆయన తొలుత ప్రజాశక్తికి 45వ వార్సికోత్సవ శుభకాంక్షలు తెలపారు. అనంతరం వారి విద్యాసంస్థల గురించి వివరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమ కళాశాల, పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా విద్యాబోధన చేస్తున్నామన్నారు. పట్టణానికి సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ఎల్‌కెజి నుంచి జూనియర్ కళాశాల స్థాయి విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలతో విద్యాసంస్థల్లో ఏర్పాటు చేశామన్నారు. నాణ్యమైన విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తున్నామన్నారున. ప్రధానంగా ఆత్మరక్షణ కోసం కరాటే విద్యను అందించడంతో పాటు విద్యార్థి దశ నుంచే దేశభక్తిని పెంపొందించాలన్న సంకల్పంతో ఎన్‌సిసి శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యతో పాటు అన్నిరంగాల్లో రాణించేలా విద్యార్థులకు మెలకువలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం సిబిఎస్ఈ విధానం అందుబాటులోకి తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతులతో తొలత ఎల్‌ఆర్‌జి పబ్లిక్ స్కూల్ స్థాపించామన్నారు. ఆ తర్వాత జూనియర్ కళశాల ఏర్పాటు చేశారు. వాటికి అనుగుణంగా ఇటీవల నిర్మించిన నూతన భవనాలను విద్యాసంస్థల అధినేత సుమంత్ రామ్మూర్తి, పాఠశాల డైరెక్టర్ నిఖిల్ గోవింద్ రామ్మూర్తి ప్రారంభించారన్నారు.

సుమంత్ రామ్మూర్తి
ఎల్‌ఆర్‌జి విద్యాసంస్థల అధ్యక్షులు

విద్యాసంస్థల ప్రారంభం నుంచి తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్‌లో వంద శాతం ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీలో చందనప్రియ-990, రంగస్వామి-988, సాయిప్రణతి-988, బైపీసీలో తనుషా-987, ఎంఈసిలో వికాస్-977, సీఈసీలో అశ్విని-976 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్‌లో మనోజ్-462/470, బైపీసీలో చంద్రచేతన-436/440, ఎంఈసిలో శ్రీసాయిదర్శిని-489/500, సీఈసీలో అంజూమ్ నిఖత్-485/500 మార్కులు సాధించారన్నారు. పదో తరగతి ఫలితాలల్లో సైతం తమ విద్యార్థులు ఆల్ టైం రికార్డు సృష్టించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొస్తున్నారన్నారు. 2024-25 ఫలితాల్లో ధారిక-582, గీతసాహితి-581, వైశాలి-579, సాయి అలేఖ్య-573, మోహిత్ కుమార్-571 మార్కులు సాధించారన్నారు. మొత్తం 138 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 127 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇందులో 550 మార్కులకు పైగా 20మంది, 500కు పైగా 43 మంది, 450కి పైగా 19 మంది విద్యార్థులు సాధించారన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న సిబిఎస్ఈ బోర్డు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎల్‌ఆర్‌జి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించారన్నారు. వీటితో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న జెఇఇ మెయిన్స్, ఎఐఎంఎస్, ఎంసెట్, నీట్, సిఎ, సిపిటి, అన్ని పోటీ పరీక్షలకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎల్‌ఆర్‌జి విద్యాలయంలో విద్యార్థులకు ఆత్మరక్షణ కోసం కరాటే విద్యలో శిక్షణ ఇస్తున్నామన్నారున. పాఠశాలలో సువిశాలమైన ఆట మైదానం ఉండడంతో విద్యార్థులు ప్రతిభ కనబర్చిన క్రీడల్లో వారిని ప్రోత్సహిస్తూ విద్యతో పాటు క్రీడలకు సైతం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుంచే దేశభక్తిని పెంపొందించాలని ఎన్‌సిసి శిక్షణ ఇస్తున్న ఏకైక పాఠశాల ఎల్‌ఆర్‌జి అన్నారు. కార్పొరేట్ విద్యను గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం అందించాలనే సదుద్దేశంతో యాజమాన్యం ముందుకు సాగుతుందన్నారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఏకైక కళాశాల, పాఠశాల ఎల్‌ఆర్‌జి విద్యాసంస్థే అన్నారు. దూర ప్రాంత విద్యార్థుల రవాణా కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, కళాశాల విద్యార్థుల కోసం బాల, బాలికలకు ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేశామన్నారు. లాభార్జన కాకుండా సేవాభావంతో నడుస్తున్న విద్యాసంస్థ ఎల్‌ఆర్‌జి అన్నారు. యాజమాన్యం విద్యాసంస్థల అభివృద్ధికి పూర్తిగా సహకరించడంతో విద్యాసంస్థల అభివృద్ధితో పాటు మంచి ఫలితాలు సాధిస్తున్నామన్నారు.

ఎన్‌సిసి విద్యార్థుల గన్ షూటింగ్ సాధన

కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి పరిశీలిస్తున్న సుమంత్ రామ్మూర్తి

ఫుట్‌బాల్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులతో ప్రిన్సిపల్ ప్రసాద్

విజ్ఞాన భాండాగారాలు లోటస్ విద్యాసంస్థలు

◆ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం .. కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందిన విద్యాసంస్థ

◆ లోటస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, లోటస్ పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలకంఠారెడ్డి

లోటస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, వ్యవస్థాపక అధ్యక్షులు నీలకంఠారెడ్డి

లోటస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ ప్రజీత్ రెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

సాధారణ స్థాయి విద్యార్థులను అసాధారణ విద్యార్థులుగా తయారు చేస్తున్న లోటస్ విద్యాసంస్థలు విజ్ఞాన భాండాగారాలుగా నిలిచాయి. ఆధునిక, సాంకేతిక నూతన పోకడలతో దూసుకుపోతున్న నేటి సమాజంలో విద్యార్థులు కేవలం విద్యాభ్యాసం ద్వారా మాత్రమే కాకుండా విభిన్న రంగాల్లో రాణించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ఎంచుకుని విద్యతో పాటు స్విమ్మింగ్, ఇండోర్ గేమ్స్, అవుట్ డోర్ గేమ్స్, ఇతర అన్ని సౌకర్యాలతో పాటు పూర్తిస్థాయి కేంద్ర ప్రభుత్వ అనుమతి పొంది, భారత ప్రభుత్వ విద్యావిధానంతో పాఠ్యాంశాలను బోధిస్తున్న ఎకైక విద్యాసంస్థ లోటస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, లోటస్ పబ్లిక్ స్కూల్స్. పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో సువర్ణ భారతీ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో పట్టణంలోని లేపాక్షి రోడ్డులో లోటస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, పెనుకొండ రోడ్డులో లోటస్ పబ్లిక్ స్కూల్‌ను స్థాపించారు. సరైన విద్యా ప్రామాణాలు, ఆహ్లాదకరమైన వాతావరణం, సువిశాలమైన ఆట స్థలం, మౌలిక సదుపాయాలతో కూడిన విద్యాబోధన చేయడంతో విద్యార్థులు మంచి ఫలితాలు సాదించగలరని తలచి ఆవిధంగా విద్యాసంస్థ నిర్వాహకులు అడుగులు వేస్తున్నారు.

హిందూపురం పట్టణంలో కార్పొరేట్ విద్యకు దీటుగా నాణ్యమైన విద్యను అందించడం కోసం 2019-20 విద్యా సంవత్సరంలో అన్ని సౌకర్యాలతో కూడిన పాఠశాలను ప్రారంభించారు. విద్యార్థులకు విద్యతో పాటు మనో వికాసానికి నృత్య, కరాటే శిక్షణతో పాటు స్పోర్ట్స్, గేమ్స్ నిర్వహించి వారిలోని ప్రతిభా పాటవాలను మరింత మెరుగుపరుస్తున్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఐఐటి, జెఇఇ, ఇతర ప్రవేశ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన గ్రంథాలయం, సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, రొబోటెక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన అందిస్తున్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. 1వ తరగతి నుంచే ఆధునికమైన కంప్యూటర్ శిక్షణ, ఇంగ్లీష్ గ్రామర్, మ్యాథ్స్‌పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. యూనిట్ ప్రకారం టెస్టులు నిర్వహించడం, ప్రతి విద్యార్థి చేత ప్రాజెక్ట్ వర్కులు చేయించడంతో పాటు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. ప్రతి విద్యార్థిలో కమ్యునికేషన్స్ స్కిల్స్ పెంపుదల చేయడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, స్మై ల్యాబ్, డిజిటల్ క్లాసెస్ నిర్వహణ, అన్ని మౌలిక వసతులతో విద్యాబోధన చేయడం పాఠశాల ప్రత్యేకతగా నిలిచింది.

పరిశోధన జ్ఞానం పెంపునకు రొబోటెక్ ల్యాబ్

విద్యార్థి స్థాయి నుంచే విద్యార్థుల్లో పరిశోధన జ్ఞానం పెంచడానికి పట్టణంలో ఏ పాఠశాలలో లేని విధంగా రొబోటెక్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. దీని వల్ల విద్యార్థులకు పరిశోధనలపై ఆసక్తి పెరుగుతుంది. ఆ మేరకు ఆలోచన విధానం మారుతుంది. అవసరమైన పరిశోధనలు చేస్తూ జ్ఞానం పెంచుకొంటారు. రాబోవు తరాల వారికి ఎలాంటి అవసరాలు ఉంటాయో వాటిపై విద్యార్థులు ఇప్పటి నుంచే ఈ ల్యాబ్ ద్వారా పరిశోధనలు చేయవచ్చు.

ఐఐటి, నీట్‌పై ప్రత్యేక శ్రద్ధ

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు వారి లక్ష్యాన్ని ఛేదించాలంటే వారికి విద్యార్థి దశ నుంచే పోటీతత్వం అవసరం. దీనిని గుర్తించిన పాఠశాల యాజామాన్యం పాఠశాల స్థాయి నుంచే ఐఐటి, నీట్‌పై శ్రద్ధ కనబర్చి అందులో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. తద్వారా ఇంటర్ పూర్తయిన వెంటనే జాతీయ స్థాయిలో జరిగే ఈ రెండూ పరీక్షల్లో అర్హత సాధిస్తారు. దీని కోసం పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

అన్ని సౌకర్యాలతో కూడిన ల్యాబ్స్

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల్లో బోధిం చిన అంశాలను ప్రయోగ పూర్వకంగా వివరిస్తేనే సులువుగా అర్థం చేసుకుంటారని తెలిసి ఆధునిక సౌకర్యాలతో కూడిన ఫిజిక్స్, బయాలజీ, జువాలాజీ ల్యాబ్స్ ఏర్పాటు చేశారు. ఇందులో ప్రతి అంశాన్ని ఉపాధ్యాయులు ప్రయోగపూర్వంగా వివరిస్తారు. దీనికి తోడు సువిశాలమైన గ్రంథాలయం ఏర్పాటు చేసి ఇందులో విద్యార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచారు.

నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా లోటస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను స్థాపించాం. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాం. విద్యతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సువిశాలమైన ఆట స్థలం ఏర్పాటు చేసి మంచి శిక్షణ ఇస్తున్నాం. ఒక తరగతికి 36 మంది విద్యార్థులకు మించి ఉండకుండా చూసి ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నాం. ఈ ప్రాంతం వారు గతంలో ఇదే విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లేవారు. ఇక్కడ అన్ని సౌకర్యాలతో పాఠశాల స్థాపించడంతో అందరికీ ఉపయోకరంగా ఉంది. విద్యార్థుల తల్లిదండ్రుల సౌకర్యార్థం సెమీ రెసిడెన్షియల్‌ను సైతం ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. రోజూ ఉదయం, సాయంత్రం స్నాక్స్, పాలు, మంచి పౌష్టికాహారం ఇస్తామన్నారు. రెండేళ్ల నుంచి స్థానిక పెనుకొండ రోడ్డులో లోటస్ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.

- పాఠశాల అధ్యక్షులు నీలకంఠారెడ్డి

జువాలజీ ల్యాబ్

కంప్యూటర్ ల్యాబ్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

కెమిస్ట్రీ ల్యాబ్

పాఠశాలలో ల్యాంగేజ్, కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులు

తక్కువ ఫీజుతో కార్పొరేట్‌కు దీటుగా విద్య

వివేకానంద మిలీనియం స్కూల్‌లో జాతీయ విద్యా విధానం అమలు- కరస్పాండెంట్ బైసాని రామ్‌ప్రసాద్

ప్రజాశక్తి-హిందూపురం

జాతీయ విద్యా విధానం కోసం గతంలో పట్టణ వాసులు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉండేది. అలాంటి పరిస్థితుల్లో పట్టణ వాసుల సౌకర్యార్థం పట్టణంలోని వివేకానంద మిలీనియం స్కూల్‌లో జాతీయ విద్యా విధానంతో కూడిన విద్యను అందిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ వైశాలి రామ్‌ప్రసాద్ తెలిపారు. 2018లో ఈ విద్యాసంస్థను ప్రారంభించారు. తక్కువ ఫీజులతో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యనందిస్తూ ఆ మేరకు ఫలితాలు కూడా సాధిస్తున్నామన్నారు. తమ పిల్లలను కార్పొరేట్ స్థాయిలో చదివించాలన్న మధ్యతరగతి, చిరుద్యోగుల కలలను సహకారం చేయాలన్న ఉద్దేశంతో ఈ పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు, కార్పొరేట్ కంటే మెరుగ్గా ఉండాలన్న ఉద్దేశంతో సువిశాల, ఆహ్లాదకర వాతావరణంలో పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి దీటుగా ఐఐటి, జేఈఈ, నీట్ లాంటి విద్యలో రాణించేలా పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు శిక్షణ అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ వివేకానంద మిలీనియం స్కూల్ అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక, సామాజిక, క్రీడ, తదితర విభిన్న రంగాల్లో రాణించేలా ప్రణాళికలు రూపొందించి వారి సర్వతోముఖావృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రముఖ విద్యాసంస్థగా గుర్తింపు పొందిందన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో సిబిఎస్ఈ బోర్డు నిర్వహించిన పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఫలితాలు సాధించడంతో పాటు జిల్లా స్థాయిలో సైతం ప్రతిభ కనబరిచారన్నా. విద్యార్థులందరూ ప్రథమ శ్రేణి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టలను జిల్లా, రాష్ట్ర స్థాయి వరకూ చాటారని తెలిపారు. తమ విద్యా సంస్థ పటిష్ట విద్యా బోధనలకు నిదర్శనం అనడానికి ఈ ఫలితాలే ఉదాహరణగా నిలుస్తాయన్నారు. విద్యా బోధనలో జాతీయ విద్యా సంస్థల్లో అందించే ఐఐటి, జేఈఈ, నీట్ లాంటి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. దీంతో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాల సాధనకు సాధ్యమవుతుందన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

◆ నిధులు విడుదలైన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం

◆ అక్రమ కట్టడాలు.. రహదారుల విస్తరణ చేపడతాం

◆ పట్టణాభివృద్ధి.. సమస్యల పరిష్కారమే లక్ష్యం

◆ ప్రజాశక్తితో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. దీని కోసం రాత్రిపూట కొంత మంది పారిశుధ్య కార్మికులను నియమించి పారిశుధ్య పనులు చేయిస్తున్నాం. అక్రమ కట్టడాలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు పట్టణంలో రహదారుల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. పట్టణ అభివృద్ధి కోసం డిపిఆర్ సిద్ధం చేసి ప్రభుత్వని పంపాం. దానికి సంబంధించి నిధులు విడుదలైన వెంటనే పనులను ప్రారంభించి, పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతతో పనులను పూర్తి చేయించి హిందూపురం పురపాలక సంఘాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ పురపాలక సంఘంగా తీర్చిదిద్దుతాం' అని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ప్రజాశక్తితో తెలియజేశారు.

ప్రజాశక్తి : పట్టణ పారిశుధ్యంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

కమిషనర్ : పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగు పరచడం కోసం ప్రత్యేక దృష్టి సారించాం. ప్రస్తుతం 80 మంది పర్మినెంట్ కార్మికులు, 220 మంది కాంట్రాక్టు కార్మికులు

మిగతా 4వ పేజీలో

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ఉన్నారు. పట్టణ జనాభాకు అనుగుణంగా ఈ కార్మికుల సంఖ్య తక్కువగా ఉంది. కోవిడ్ సమయంలో మరో 60 మంది కార్మికులను విధుల్లోకి తీసుకున్నాం. వారితో రాత్రి సమయంలో పారిశుధ్య పనులు చేయిస్తున్నాం.

ప్రజాశక్తి: పారిశుధ్యం మెరుగుకు ప్రణాళికలు రూపొందించారా ?

కమిషనర్ : పారిశుధ్యాన్ని మెరుగు పరచడానికి ప్రణాళికలను రూపొందించుకున్నాం. ఉదయం పూట ప్రధాన రహదారులు శుభ్రం చేస్తే పాదాచారులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి. దీని కోసం నైట్ శానిటేషన్ పనులను ప్రారంభించాం. సచివాలయ వ్యవస్థ రావాడంతో అందులో ప్రత్యేకంగా శానిటేషన్ సెక్రటరీని నియమించడంతో నిరంతరం పర్వేక్షణ చేస్తు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం.

ప్రజాశక్తి : అక్రమ కట్టడాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు ?

కమిషనర్ : పట్టణ వ్యాప్తంగా అక్రమ కట్టడాలను గుర్తించడానికి కొంత మంది అధికారులను ఏర్పాటు చేశాం. వీరితో పాటు వార్డు ప్లానింగ్ సెక్రటరీల ద్వారా అక్రమ కట్టడాలను గుర్తించి, వాటిని బిపిఎస్ పథకం ద్వారా సక్రమ కట్టడంగా మారుస్తాం. దీనికి కొన్ని రోజులు సమయం పడుతుంది.

ప్రజాశక్తి: షెడ్ల నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

కమిషనర్ : పురపాలక సంఘంలో వారి సొంత స్థలాలలో పక్కా భవనాలు కట్టుకోవడానికి అనుమతులు అవసరం అవుతాయి. వారి స్థలంలో తాత్కాలికంగా ప్రహరి, షెడ్ల నిర్మాణాలకు ఎలాంటి అనుమతులూ అవసరం ఉండదు. అయినప్పటికి పట్టణ వ్యాప్తంగా ఈ మధ్య కాలంలో వెలసిన షెడ్ల నిర్మాణాలపై తనిఖీలు నిర్వహించి ఆ షెడ్‌లు దేనికి వాడుతున్నారని పరిశీలించి నిబంధనల మేరకు వారిపై చర్యలు తీసుకుంటాం.

ప్రజాశక్తి : అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ప్రణాళికలు రూపొందించారా ?

కమిషనర్ : పట్టణంలో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయన్నది వాస్తవం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పట్టణ అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణ వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కోసం రూ.92 కోట్లు, అస్తవ్యస్తంగా ఉన్న నీటి పైపులైన్, ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటుకు రూ.120 కోట్లు నిధులు మంజూరు చేయాలని డిపిఆర్ సిద్ధం చేసి ప్రభుత్వనికి పంపాం. దీనిపై రూ.92కోట్లకు సంబందించి నిధులు మంజూరు చేస్తు ప్రభుత్వం జీవో ఇచ్చింది. త్వరలో ఈ నిధులు మంజూరు అవుతాయి. వీటితో పాటు భూగర్భ మురుగు నీటి వ్యవస్థ ఏర్పాటుకు రూ.450 కోట్లతో ప్రణాళికలు రూపొందించి, కేంద్ర ప్రభుత్వనికి అమృత్ పథకం ద్వారా మంజూరు చేయాలని కోరాం. ఈ నిధులను తీసుకు రావాడానికి ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఈ నిధులు మంజూరైన వెంటనే పనులను వేగవంతంగా పూర్తిచేస్తాం.

ప్రజాశక్తి: కౌన్సిల్ సహాకారం ఎలా ఉంది....?

కమిషనర్: తాను నూతనంగా బాధ్యతలు స్వీకరించాను. పాలక వర్గం నుంచి పూర్తి స్థాయి సహాయ సహాకారాలు అందుతున్నాయి. పార్టీలకు అతీతంగా అన్ని వార్డు కౌన్సిలర్‌లను కలుపుకుని పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే హిందూపురం పురపాలక సంఘానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాడానికి కృషి చేస్తా.



ISO 9001 : 2008 ధృవీకరించబడిన సంస్థ

శ్రీ బాలాజీ

రెసిడెన్సియల్ & నాన్ రెసిడెన్సియల్

జూనియర్ & డిగ్రీ కళాశాల-హిందూపురం

ఫోన్:08556-225099, 222558, 944073252

అనుకున్నది సాధించి సత్తా చాటడం

"శ్రీ బాలాజీ కళాశాల విద్యార్థులకే సాధ్యం"

- New Education Police (NEP) అనుసరించి నూతన సాంకేతిక విద్యాబోధన.
- Advanced Teaching Skills.
- Live Prijects, Manmeets.
- IIT, JEE, EAPCET, KCET, COMEDK, NEET కోచింగ్.
- బాల-బాలికలకు వేరువేరుగా హాస్టల్ వసతి.
- ప్రతియేటా Compus Pecruitment Drives.
- ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ.
- కామర్స్ విద్యార్థులకు CA-Foundation కోచింగ్.

ప్రతిభగల పేద విద్యార్థులకు అన్ని పుస్తకాలు ఉచితంగా మరియు

Merit Scholariship



ప్రిన్సిపాల్

Dr. ఎ.వీరభద్రప్ప,

M.Sc., M.E.d., Ph.D.,

బాలురకు మరియు బాలికలకు

రిజిష్ట్రేషన్లు ప్రారంభమైనవి

ఆర్మీ-నేవీ-ఎయిర్‌ఫోర్స్-పారామిలిటరీ (BSF, CRPF, ITBC, CISF,Etc.,) UPSC & APPSC పోలీస్, ఆర్.పి.ఎఫ్. మొదలగు వాటికి

ప్రజాశక్తి 45 వార్షికోత్సవం

సత్యమేవ జయతే.... సత్యమ్స్ విజయతే....

సత్యమ్స్ నవోదయ, సైనిక్ స్కూలు కోచింగ్ సెంటర్ అక్షరమాల సిబిఎస్ఈ స్కూల్

పూలకుంట, హిందూపురం మండలం, శ్రీ సత్య సాయి జిల్లా

ప్రతి సంవత్సరం జిల్లాలోనే ఎక్కడలేని విదంగా మా సత్యమ్స్ కోచింగ్ సెంటర్‌లో నవోదయతో పాటు సైనిక్ స్కూల్‌కు అత్యదికంగా విద్యార్థులు అర్హత సాదిస్తున్న ఏకైక కోచింగ్ సెంటర్ ఫలితాల్లో నెంబరు

- నవోదయ, సైనిక్ స్కూల్ ఫలితాల్లో ప్రారంబించనప్పటి నుంచి మా కోచింగ్ సెంటర్ విద్యర్థుల విజయ కేతనం
- లేపాక్షి నవోదయ నందు 50 శాతానికి పైగా సీట్లు కైవశం
- కలిగిరి సైనిక స్కూల్ నందు ఫలితల్లో ముందంజ
- మేనేజమెంట్ వారి పర్యవేక్షణలో అర్హత గల సీనియర్ ఉపాద్యాయులచే విద్యాబోదన
- వసతి గృహ విద్యార్థులకు సోలార్ వాటర్, మినరల్ వాటర్ సౌకర్యం
- రాష్ట్రంలోనే అతి తక్కువ ఫీజులో సైనిక మరియు నవోదయ కోచింగ్ ఇవ్వబడు
- రాయలసీమలోనే ఏకైక సంస్థ దినదినాది అభివృద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వ
- అనుమతులతో పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం
- అక్షర మాల సిబిఎస్ఈ పాఠశాల నిర్వహణ

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవం శుభాకాంక్షలు

అక్షరమే ఆయుదంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా అభిప్రాయాన్ని ప్రచురిస్తూ దినదిన అభివృద్ధి చెంది 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు, వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 45 వార్షికోత్సవం

జి.శ్రీనివాసులు, ఎంఎస్సి, ఎంఇడి,

కరస్పాండెంట్,

సత్యమ్స్ కోచింగ్ సెంటర్, అక్షర మాల సిబిఎస్ఈ స్కూల్,

పూలకుంట, హిందూపురం.

సెల్:9440837437, 9494814547.

GNANA JYOTHI Kids Corner

Gnanajyothi Kids Corner Laughter learning and lots of love

Housing board colony, Hindupur-515201

Nursery to 7 th class

ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాదంతో వాస్తవాలను వెలుగులోకి తెస్తూ.. ప్రజల మన్ననలను పొందిన "ప్రజాశక్తి" దిన పత్రిక 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 45 వార్షికోత్సవం

P.B.SATYA KUMAR	P S KAVYA
HEAD MASTER	CORRESPONDENT

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

ప్రతి అక్షరం ప్రజల పక్షంగా ఉంటూ ...దినదినాభివృద్ధిలో భాగంగా నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి దిన పత్రిక మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ.... ప్రజలకు, అధికారులకు, మా శ్రేయోభిలాషులకు,భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు....

జి.కృష్ణయ్య

వ్యవసాయశాఖ,

హిందూపురం

సురేంద్ర నాయక్

ఎ.ఓ,

హిందూపురం

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షరమే ఆయుదంగా మలచి ప్రజా సంక్షేమం కోసం అలుపెరగని పోరు చేస్తున్న "ప్రజాశక్తి" దినపత్రిక 46వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా సంస్థ యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయ బృందానికి హార్థిక శుభాకాంక్షలు.

ప్రజాశక్తి 45 వార్షికోత్సవం

పరిశుభ్రంగా, పచ్చదనంగా, ఆరోగ్యంగా మన హిందూపురం

పట్టణ పరిశుభ్రత-మనందరి బాధ్యత

- ఇంట్లోనే తడి చెత్త-పొడి చెత్త మరియు హానికరమైన వస్తువులు వేరుచేసి మున్సిపల్ చెత్త బండ్లకు అందించండి.
- తడిచెత్తను ఇంట్లోనే ఎరువును తయారు చేసుకొని మొక్కలను పోషించుకుందాము.
- మొక్కలను నాటండి-పర్యావరణాన్ని కాపాడండి.
- నీటిని వృధా చేయకండి-నల్లాలకు మూతలు బిగించండి.
- ప్లాస్టిక్ కవర్లను-సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించవద్దు-పేపరు కవర్లను, జ్యూట్‌బ్యాగ్‌లను ఉపయోగిద్దాం.
- మురుగునీరు నిల్వ లేకుండా చేద్దాం-దోమలను నిర్మూలిద్దాం-వ్యాధులు రాకుండా కాపాడుకుందాం.

డి.ఇ.రమేష్ కుమార్

మునిసిపల్ చైర్మన్,

హిందూపురం పురపాలక సంఘం

సహకాలంలో పన్నులు చెల్లిద్దాం-పట్టణాభివృద్ధికి కృషి చేద్దాం..

పురపాలక సంఘం - హిందూపురం

హిందూపురాన్ని ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా తీర్చిదిద్దుతా....

హిందూపురం మున్సిపల్ ఛైర్మన్ రమేష్‌కుమార్

వార్డులో పర్యటిస్తూ ప్రజల నుంచి సమస్యలను తెలుసుకొంటున్న మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్

హిందూపురం మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్

ప్రజాశక్తి-హిందూపురం

స్థానిక ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సహకారంతో తోటి కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులను సమన్వయం చేసుకుని హిందూపురం పురపాలక సంఘాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైనా పురపాలక సంఘంంగా తీర్చిదిద్దుతామని హిందూపురం మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేస్తానన్నారు. ప్రజాశక్తి 45వ వార్సికోత్సవం సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్‌తో ప్రజాశక్తి ముఖాముఖి నిర్వహించింది.

ప్రజాశక్తి: పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ఏమైనా ఉందా...?

ఛైర్మన్ : పారిశుధ్యం, ట్రాఫిక్ సమస్య పట్టణంలో ఎక్కువగా ఉంది. అందరి సహకారం, కౌన్సిలర్లు, అధికారులతో సమన్వయంగా పనిచేసి పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తాం. పారిశుధ్యం మెరుగు పరచడంతో పాటు చెత్తలని పట్టణంగా తీర్చిదిద్ది, హిందూపురాన్ని మొదటి స్థానంలో నిలపడానికి కృషి చేస్తా. గతంలో తాము అధికారంలో ఉన్న సమయంలో పట్టణంలో సిసి రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలతో పాటు ఇతర మౌళిక సదుపాయాలకు రూ.66 కోట్లు మంజూరు అయ్యాయి. అయితే గత వైసిపి ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా రద్దు చేసింది. దీనికి ప్రస్తుతం మరో సారి అంచనాలు వేయడం జరిగింది. పట్టణ సగ్రాభివృద్ధికి రూ.92 కోట్లు అవసరం ఉంది. దీనిపై ఇప్పటికే ప్రభుత్వం జీవో విడుదల చేసింది. త్వరలో నిధులు మంజూరు అవుతాయి. నిధులు వచ్చిన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. దీంతో పాటు అహుడా నుండి రూ.15కోట్లు నిధులను తీసుకువచ్చి రైల్వే రోడ్డుతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపడుతాం. వార్డుల్లో సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి వార్డు పర్యటనలు చేస్తున్నాము.

ప్రజాశక్తి: తాగునీటి సమస్య తలెత్తకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారు ?

ఛైర్మన్ : గొల్లపల్లి రిజర్వాయర్ తాగునీటి పథకాన్ని స్వయంగా పరిశీలిస్తా. ఏవైనా లోపాలుంటే సరిదిద్దుతా. పట్టణంలో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులను అప్రమత్తం చేస్తా. పైపులైను లీకులు, కరెంటు సమస్యలుంటే వెంటనే పరిష్కరించే చర్యలు చేపడతా. దీంతో పాటు ప్రతి ఇంటికి నల్లా ద్వారా నీటిని అందిచడానికి రూ.120 కోట్లతో అంచనాలు సిద్ధం చేయడం జరిగింది. ప్రస్తుతం ఫైల్ ఆర్థిక శాఖలో ఉంది. నిధులు త్వరలో వస్తాయి. వచ్చిన వెంటనే పట్టణ దాహార్తిని శాశ్వతంగా పరిష్కరిస్తాం.

ప్రజాశక్తి: పట్టణవాసులకు ఆహ్లాదం అందించే ఉద్యానవనాల అభివృద్ధిలో మీ పాత్ర ఎలా ఉంటుంది ?

ఛైర్మన్ : పట్టణంలో ఉన్న ఉద్యానవనాలన్నీ ప్రజలకు అందుబాటులోకి తెస్తా. పచ్చదనం మరింత పెంపొందిస్తా. ఆటవస్తువులు, నడకదారులు అభివృద్ధి చేస్తా. ఉద్యానవనాలు చక్కగా అభివృద్ధి చేయించి, ప్రజలకు ఆహ్లాదం, ఆనందం పంచుతా.

ప్రజాశక్తి: మార్కెట్, మరుగుదొడ్లు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రయత్నాలు ఎలా ఉన్నాయి ?

ఛైర్మన్ : నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను పరిశీలన చేసి త్వరతగితిన వినియోగంలోకి తీసుకు వస్తా, జనసందోహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయిస్తాం. ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను మార్కెట్‌లో ఏర్పాటు చేస్తాం.

ప్రజాశక్తి: పట్టణ అభివృద్ధిలో మీ మొదటి ప్రాధాన్యతా అంశాలు ఏవీ..?

ఛైర్మన్ : పట్టణంలో అధిక శాతం ప్రజలు ఏ ఇబ్బందులు పడుతున్నారో వాటి పరిష్కారమే మా మొదటి ప్రాధాన్యత అంశం. సమస్యలను త్వరలో గుర్తించి, వాటి పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొంటాం.

ప్రజాశక్తి: మురుగు కాలువల అభివృద్ధికి ప్రణాళిక ఉందా...?

ఛైర్మన్ : వంద సంవత్సరాల చరిత్ర కలిగిన హిందూపురం పురపాలక సంఘంలో భూగర్భ మురుగు నీటి వ్యవస్థ లేదు. దీని కోసం రూ.450 కోట్లతో అంచనాలు వేసి, ఎమ్మెల్యే బాలయ్య సహకారంతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించాం. నిధులను తీసుకువచ్చి పట్టణ వ్యాప్తంగా భూగర్భ మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తాం.

ప్రజాశక్తి: గుడ్డం కోనేరు అభివృద్ధి ఆలోచన ఉందా..?

ఛైర్మన్ : వినాయక నిమజ్జనం కోసం ఉన్న గుడ్డం కోనేరును అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. దీని కోసం రూ.1.50 కోట్లతో అంచనాలు సిద్ధం చేశాం. ఈ నిధులు మంజూరు అయ్యాయి. దీంతో ఎమ్మెల్యే బాలయ్య చేతుల మీదుగా పనులను ప్రారంభించాము. వచ్చే వినాయక నిమజ్జనం సమయానికి పట్టణానికి తలమానికంగా నిలబడే విధంగా కోనేరును సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతాం.

ప్రజాశక్తి: పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ఏమైనా ఉందా..?

ఛైర్మన్ : బీసీ వర్గానికి చెందిన సాధారణ వ్యక్తి అయిన తనకు మున్సిపల్ ఛైర్మన్‌గా స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అవకాశం ఇవ్వటం అభినందనీయం. అంతే స్థాయిలో పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా ముందుకు తీసుకెళ్లాల్సిన గురుతర బాధ్యత నాపై ఉంది. దీన్ని తప్పక సాధించాలనే పట్టుదల ఉంది. ఉన్న సంవత్సర కాలంలో పురపాలక సంఘాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

ప్రజాశక్తి: పట్టణ ప్రజలకు మీరు ఇచ్చే సందేశం..?

ఛైర్మన్ : హిందూపురం ప్రత్యేక శ్రేణి పురపాలక సంఘం. జిల్లాలోనే అతి పెద్ద పట్టణం. అలాంటి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలంటే పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు, విద్యావంతులు, మేధావుల సహకారం అవసరం. అభివృద్ధి విషయంలో సహకారం, సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు అందించాలి. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలంటే అందరూ సహకరించాలి.

రాష్ట్రంలో హిందూపురానికి ప్రత్యేక గుర్తింపు



హిందూపురం పట్టణ ముఖచిత్రం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం అంటేనే రాష్ట్రంలో ఎక్కడైనా ఎవరికైనా తెలిసిపోయేలా గుర్తింపు వుంది. హిందూపురం ప్రముఖంగా వ్యాపార కేంద్రం. అదేరీతిలో రాజకీయ పరంగాను ఒక్క పత్ర్యేకస్థానం కలిగివుంది. హిందూపురం అనే పేరు ఎలా వచ్చిందంటే మరాఠాయోధుడు మురారి రావు గ్రామాన్ని కట్టించి తన తండ్రి పేరైనా హిందూరావు పేరు మీద హిందూపురం అని నామకరణం చేసినట్లు నానుడి. ప్రధానంగా హిందూపురం నియోజకవర్గంలో పర్యాటక కేంద్రాలుగా చెప్పబడేవి రెండు. అందులో ఒకటి లేపాక్షి మండల కేంద్రంలో నిర్మించిన వీరభద్రస్వామి ఆలయం. రెండవది చిలమత్తూరు మండలంలోని వీరాపురం గ్రామం. ఈగ్రామానికి ప్రతిఏటా సైబీరియన్ పక్షులు రావడం పట్ల పర్యాటకులు వీటిని సందర్శించడానికి రావడం పరిపాటి. హిందూపురంలో పరిశ్రమల ఏర్పాటు, బాలకృష్ణన్ సూపర్ స్పిన్నింగ్ మిల్లులు ఏర్పాటు చేయడంతో దాదాపు 25శాతం మంది ఈ పరిశ్రమల వల్ల జీవనోపాధి పొందుతున్నారు. అనంతరం పెయింట్, గార్మెంటు పరిశ్రమలు నెలకొల్పడంతో కొంతమంది జీవనోపాధికి దొరుకుతోంది. హిందూపురం పార్లమెంట్ స్థానంగా వున్నప్పటికి రెవెన్యూ డివిజ్ అధికారి ఉండదు. ఇది పెనుకొండ డివిజనల్ పరిధిలోకి వస్తుంది. హిందూపురం ప్రాంతం కర్నాటకు చెందిన బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 64 కిలో మీటర్ల దూరంలో వున్న కారణంగా అటు వ్యాపారులకు, ఇటు రాజకీయ నేతలకు అనుకూలంగా వుంది. అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తున్న హిందూపురం ప్రజలను బాధించేది నీటి సమస్య ఒక్కటే. ఈ సమస్యను పరిష్కరించడానికి పాలకులు పలుమార్లు ప్రయత్నించినా పూర్తి స్థాయిలో నీరు లభ్యం రావడం లేదు. 2004లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పిఏబిఆర్ ద్వారా హిందూపురానికి నీరు సరఫరా చేయడానికి శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాన్ని చేపట్టారు. రూ. 620కోట్లతో పైపు లైన్ల ద్వారా పనులు చేపట్టారు. పట్టణంతో పాటు హిందూపురం పరిసర గ్రామాల్లో జనాభా దాదాపు 2లక్షలు వుంది. రోజుకు ఒక మనిషికి 100లీటర్ల సరఫరా చేసిన 20 మిలియన్ లీటర్ల అవసరం వుంది. అంతేకాకుండా పశు వులు ఇతర అవసరాలను అదనంగా 10 మీలియన్ల నీరు అవసరం. దాంతో ప్రయివేటు నీటి ట్యాంకర్లపై ప్రజలు ఆధారపడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ.192 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి ప్రత్యేక పైప్ లైన్ ద్వారా నీటిని తీసుకొచ్చారు. దీంతో పాటు పట్టణంలో అంతర్గత పైప్ లైన్ ఏర్పాటు కోసం రూ.136 కోట్లతో డిపిఆర్ సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపారు. దీనిపై ఇప్పటికే పూర్తి స్థాయిలో అమోదం ప్రభుత్వం తెలిపింది. ఈ నిధులు వచ్చిన వెంటనే పట్టణంలో నెలకొన్నా నీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం లభించే అవకాశాలు ఉన్నాయి.

బోర్ల పరిస్థితి

పట్టణంలో గతంలో 236 బోర్లు వుండేవి. నేడు ఆ సంఖ్య 90కి చేరినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 30 బోర్లతో మాత్రమే పూర్తిస్థాయిలో నీరు వస్తోంది. పట్టణంలో నెలకొన్న నీటి సమస్య కారణంగా వ్యవసాయం మరుగున పడుతోంది. అందుకు కారణం వ్యవసాయ బోర్ల నుంచి పట్టణానికి సరఫరా చేస్తున్నారు. దాదాపు 100 బోర్లనుంచి నీటిని ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా తరలిస్తున్నారు. లేపాక్షి మండలంలోని చోళసముద్రం , పరిగి మండలంలోని కొడిగెనహళ్ళి, శాసన కోట, హిందూపురం రూరల్ పరిధిలోని పూలకుంట, బీరేపల్లి, కొటిపి, మణేసముద్రం, కిరికెర తదతర పంచాయతీల్లోని గ్రామాల నుంచి పట్టణానికి నీటి సరఫరా జరుగుతోంది. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో 1000 అడుగుల లోతు బోర్లు వేసినా ఫలితం దక్కడం లేదు. భూగర్భజలాల మట్టం జిల్లాలలో 19మీటర్లు వుండగా హిందూపురం 38 మీటర్లకు చేరుతోంది. ప్రయివేటు ట్యాంకర్ల ద్వారా ప్రజలు ఏడాదికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారనేది సత్యం. హిందూపురానికి పూర్తిస్తాయిలో ప్రజలకు నీరందించగలిగితే రాష్ట్రంలో నెంబరు వన్ స్థానంలో హిందూపురం ఉంటుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

ఆయనకు ఆయనే సాటి

స్వాతంత్ర సమర యోధుడు కల్లూరు సుబ్బారావు

ప్రజాశక్తి-హిందూపురం



కల్లూరు సుబ్బారావు

కల్లూరు సుబ్బరావు అనంతపురం జిల్లా హిందూపురంలోని లేపాక్షి మండలం కల్లూరు గ్రామంలో 1897మే 25న సూరప్ప, పుట్టమ్మ దంపతులకు జన్మించారు. మదనపల్లెలోని జాతీయ కళాశాలలో 12వ తరగతి వరకు చదువుకొన్నారు. 17 ఏళ్ల వయస్సులో అనిబిసెంట్ ప్రసంగాన్ని విని ఉత్తేజితులై జాతీయ ఉద్యమంలో పాల్గొనడం ప్రారంభించారు. 1920లో జరిగిన ఆంధ్ర మహాసభలో పాల్గొని అయ్యదేవర, కాలేశ్వర రావు, దుగ్గిరాల గోపాలక్రిష్ణయ్యలతో స్నేహం చేసి 1921లో విజయవాడలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ సమావేశాల్లో పాల్గొన్నారు. ఏడేళ్ల పాటు జైలు జీవితం గడిపాడు. అప్పట్లో ఈయన్ను ఆంగ్లేయులు కాంగ్రెస్ పులి అని అభివర్ణించారు. అంతేకాకుండా బాబు రాజేంద్ర ప్రసాద్ కూడా ఈయనను జైలు పట్టభద్రుడు అని కూడా కొనియాడారు. సుబ్బరావు లోకమాన్యం అనే పత్రికకు సంపాదకీయం వహించాడు. తెలుగు కన్నడ పండితుడు, వక్త అయిన ఈయన వృత్తిరీత్యా అధ్యాపకుడు. స్వాతంత్ర్యం అనంతరం మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. 1955లో ఆంధ్రరాష్ట్రశాసన సభకు 1965లో ఆంధ్రప్రదేశ్‌కు శాసన సభకు హిందూపురం నియోజకవర్గం నుంచి శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. 1955 శాసన సభ డిప్యూటి స్పీకర్‌గా కూడా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి విధులు కూడా నిర్వహించాడు. 1967లో భారత ప్రభుత్వం సుబ్బరావును పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. కల్లూరు సుబ్బరావు పార్కునునెలకొల్పారు. ఆయన పేరుతో మెమోరియల్ భవనాన్ని నిర్మించాలని హిందూపురం ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతున్న సువర్ణ భారతి విద్యా సంస్థలు

బాలయేసు జూనియర్ కళాశాల భవనం

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు

ఐఐటి, నీట్, ఎంసెట్, జెఇఇలకు అత్యుత్తమ శిక్షణ

కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు నీలకంఠారెడ్డి

కళాశాల అధ్యక్షులు, ప్రిన్సిపల్ నీలకంఠా రెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఆణిముత్యలుగా తీర్చిదిద్దుతున్న ఏకైక విద్యా సంస్థ సువర్ణ భారతి విద్యాసంస్థలు అని ఆ కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు నీలకంఠారెడ్డి పేర్కొన్నారు. సాధారణ విద్యార్థులను ఆసాధారణ విద్యార్థులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో కెరీయర్ గైడెన్స్ కోసం ఓరియంటేషన్ తరగుతులు నిర్వహిస్తు, తల్లిదండ్రుల కలలను సాకారం చేయడానికి ప్రతి యేటా ఈ విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో అసాధరణ ఫలితాలతో ప్రతి యేటా ఈ విద్యాసంస్థలు దూసుకుపోతున్నాయి. ఇంటర్ పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను సైతం సన్మానించి ప్రోత్సహిస్తున్నారు.

ఇంటర్ విద్యకోసం హిందూపురం పట్టణంతో చుట్టు పక్కల ప్రాంతానికి చెందిన విద్యార్థులను విజయవాడ, నెల్లూరు, విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్ తదితర సుదూర పట్టణాల్లో చేర్పించడానికి వారి తల్లిదండ్రుల ఇబ్బందులు పడుతున్నారు. కార్పొరేట్ కళాశాల్లో ఇబ్బంది కరమైన పరిస్థితులు కారణంగా ఆ పిల్లలు పడుతున్న బాధలను గుర్తించిన వారి తల్లిదండ్రులు కలత చెందుతున్నారు. అధ్యాపక వృత్తిలో సుధీర్ఘ అనుభవం ఉన్న నీలకంఠ రెడ్డి దీనిని గుర్తించి హిందూపురం పట్టణంలో సువర్ణ భారతి జూనియర్ కళాశాలను స్థాపించాడు. అతనితో పాటు మంచి అనుభవం ఉన్న అధ్యాపకులతో కార్పొరేట్ విద్యా సంస్థలకు మిన్నగా సువర్ణ భారతి కళాశాలలో విద్యార్థులకు విద్యనందిస్తున్నారు. పూలకుంట వద్ద ప్రత్యేక కళాశాలను ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ అనుమతులు పొంది, జాతీయ విద్యా విధానంతో స్థాపించిన సువర్ణభారతి కళాశాలలో ఇంటర్ విద్యతోపాటు నీట్, జెఇఇ తదితర ఉన్నత చదువుల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎంట్రెన్స్ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. దీంతో ఈ ఏడాది జాతీయ స్థాయిలో నిర్వహించిన జెఇఇ పరీక్షల్లో ఈ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు. నీహార్ నాయుడు 92.29, అభివర్మ 87.60, త్రిషాంత్ రెడ్డి 87.52, నవదీప్ రెడ్డి 84.51 శాతం మార్కులు సాధించారు. గత ఏడాది గగన్ శ్యామ్ రెడ్డి 99.58 శాతం మార్కులను సాధించి అత్యంత ప్రతిభ కనబర్చాడు. దీంతో గగన్ శ్యామ్ రెడ్డి ఏకంగా జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంద్ర వంశి 94.86, సారిక 88.58, జలశ్రీ 83.08, రక్షిత 82.95, మనోజ్ 86.07, మానస 81.77, అశ్విని 81 శాతం మార్కులు సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎంసెట్ ఫలితాల్లో సైతం గగన్ శ్యామ్ రెడ్డి 875 ర్యాంక్ సాధించారు. ఇలా పరీక్షలు ఎవైనా సువర్ణ భారతి విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో మంచి మార్కులు, ర్యాంకులు సాధించి కళాశాల పేరును నలు దిశలా చాటుతున్నారు. ఇక ఇంటర్ ఫలితాల్లో సైతం కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో మంచి మార్కులను సాధించారు.

కళాశాల ప్రత్యేకతలు

సువర్ణ భారతి జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం ఇంటర్ విద్యతో పాటు ఐఐటి, జెఈఈ, ఎంసెట్, నీట్, సిఎ, సిపిటి, సిఇసి విద్యార్థులకు పిజిడిసిఎ ప్రత్యేక శిక్షణతో పాటు లాంగ్‌టర్మ్ శిక్షణను అందిస్తున్నారు. జిల్లాలో ఏ కళాశాలలోను లేని విధంగా డిజిటల్ తరగతి గదులు, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్స్ కళాశాలలో ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఏ క్షణంలో అయినా సరే పిల్లలను తరగతి గదుల్లో చూసుకొనే విధంగా క్లాస్‌రూమ్స్ విజువల్స్‌ను సిఎంఎస్ ద్వారా అందిస్తున్నారు. మానసిక వైద్య నిపుణులచేత వ్యక్తి వికాసంపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించడానికి విద్యార్థులకు క్రీడలతో పాటు యోగా శిక్షణా తరగతులు అందిస్తున్నారు. సుదూర ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం సైతం యాజమాన్యం కల్పించింది.

నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం : కళాశాల అధ్యక్షులు, ప్రిన్సిపల్ నీలకంఠ రెడ్డి

భవిష్యత్తు తరాల కోసం ఉన్నత ఆశయాలతో చక్కటి విద్య సంస్థను స్థాపించి, సాధారణ విద్యార్థులకు నాణ్యమైన విధ్యను అందించి అసాధారణ ఫలితాలను సాధిస్తున్నాం. విద్యార్థులను ఉన్నత విజయాల వైపు నడిపిస్తూ వారి పురోబివృద్ధికి నిలయంగా సువర్ణ భారతి విద్యాసంస్థలు నిలిచినట్లు చెప్పారు. ఈసందర్భంగా నీలకంఠ రెడ్డి ప్రజాక్తితో మాట్లాడుతూ హిందూపురం ప్రాంత ప్రజలు నాణ్యమైన ఇంటర్ విద్య కోసం సుదూర ప్రాంతాలకు వెళతున్నారు. అందుకోసమే తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో తౌలత సువర్ణ భారతి జూనియర్ కళాశాలను ప్రారంభించామన్నారు. దీంతో పాటు ప్రత్యేకంగా అమ్మాయిల కోసం దీక్షా జూనియర్ కళాశాలను ప్రారంభించామన్నారు. అయితే ప్రజల ఆదరణ లేక పోవడంతో రూరల్ మండల పరిధిలోనిపూలకుంట వద్ద పూర్తి సిబిఎస్ఈ విధానంతో ఇంటర్ విద్యను ప్రారంభించామన్నారు. ఇంటర్ విద్యతో పాటు ఎంసెట్, ఐఐటి, జెఈఈ, జెఈఈ మెయిన్స్, బైపిసిలో నీట్, ఎఐఎంఎస్, ఎంఇసిలో సిఎ, సిపిటి, సిఇసిలో సిఎ, సిపిటిలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. 2025వ సంవత్సరంలో విడుదలైన జెఈఈ మెయిన్స్ ఫలితాలలో జెఈఈ అడ్వాన్స్‌కి ఎంపికై హిందూపురం చరిత్రలో ఎవరూ ఇంత వరకు సాధించలేని ఫలితాలను సాధించారు. నీట్ అకాడామిలో ద్వారా ఎంతో మంది విద్యార్థులు వైద్య విద్యకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఇంటర్ మీడియట్ లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ శ్రేణి మార్కులు సాధించడంతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతన్ని సాధించి అందరి మన్ననలను పొందిన ఎకైక కళాశాల అన్నారు. హిందూపురం పట్టణంతో పాటు పరిసర ప్రాంత విద్యార్థులకు తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయికి మించి విద్యనందిస్తు అందరి మన్నలను పొందుతున్న విద్యా సంస్థలు సువర్ణ భారతి జూనియర్ కళాశాల, లోటస్ పాఠశాలలు అన్నారు.

సప్తగిరిలో సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు

ముఖ్యమంత్రి చేత ప్రతిభా అవార్డు అందుకుంటున్న దివ్యచరిత

ఎంబిఎ కళాశాల ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధిస్తూ విద్యార్థులను ఉన్నత విజయాలవైపు నడిపిస్తూ వారి పురోబివృద్ధికి నిలయంగా సప్తగిరి కళాశాల నిలిచిందని ఎంబిఎ కళాశాల ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి అన్నారు. ప్రజాశక్తితో నారాయణ రెడ్డి మాట్లాడుతు రాష్ట్ర మాజీ మంత్రి పుట్టపర్తి మాజీ శాసనసభ్యులు పల్లెరఘునాథ్‌రెడ్డి ఆశీస్సులతో సప్తగిరి కళాశాల నూతన భవనాలలో అన్ని వసతులతో ఏర్పాటు చేశామన్నారు. 1993 సంవత్సరంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి 1996లో డిగ్రీ కళాశాల, 2005లో పిజి కళాశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దినదినాభివృద్ధిలో భాగంగా కళాశాలలో ఎంబిఎ, డిఎడ్ కోర్సులను సైతం ప్రైవేశపెట్టడం జరిగిందన్నారు. వీటితో పాటు ఇంటర్‌లో ఎంపిసి విద్యతోపాటు ఎంసెట్, ఐఐటి, జెఇఇ, బైపిసిలో నీట్, ఎంసెట్, ఎఐఎంఎస్, ఎంఇసిలో సిఎ, సిపిటి, సిఇసిలో సిఎ, సిపిటి, తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. హెచ్ఇసి విద్యార్థులకు టిటిసి, కంప్యూటర్ కోర్సులు నేర్పుతున్నామన్నారు. డిగ్రీలో బిఎస్సీలో మ్యాక్స్ ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్ మ్యాక్స్ స్టాటిసిస్టక్, కంప్యూర్ సైన్స్ బిఎస్సీ, ఎంపిసి బిజెడ్‌సి ఇంగ్లీష్ మీడియం, బికాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎలో ఇహెచ్‌పి, టిహెచ్‌పి, తెలుగు, ఇంగ్లీస్ మీడియంలలో బిబిఎ, పిజిలో ఎంకామ్ ప్రొఫెషినల్, ఎంఎస్‌సిలో మ్యాథెమెటిక్స్, కంప్యూటర్‌సైన్స్, ఆర్గనిక్ కెమిస్ట్రీలో విద్యాబోదన వుంటుందన్నారు. ఇదే కళాశాలలో ఎంబిఎ విద్యసైతం ప్రవేశపెట్టామని కౌన్సిలింగ్ కోడ్ ఎఎస్ఐఎం, ప్రాథమిక, ఉపాధ్యాయ శిక్షణ(డిఎడ్) విద్య వుందన్నారు. ప్రత్యేకంగా డిగ్రీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ వృత్తినైపుణ్య సంస్థద్వారా ప్రత్యేక కేంద్రం కళాశాలకు వచ్చిందని దీని ద్వారా విద్యార్థులకు కమ్యునికేషన్స్ స్కిల్స్, కంప్యూటర్ కోర్సులో జావా, ట్యాలీ, సి, సి ప్లెస్‌ప్లెస్‌లపై ఉచితంగా శిక్షణను అందిస్తున్నామన్నారు. కళాశాలలో ప్రశాంత వాతారవణంలో సువిశాలమైన గదులలో విద్యాబోదన అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యాబోధన చేయడంతో ప్రతి సంవత్సరం ప్రతిభా అవార్డులు పొందుతున్న ఏకైనా కళాశాల సప్తగిరి అని అన్నారు. విద్యార్థులను క్రీడల్లో నైపుణ్యత పెంచడానికోసం నాలుగు ఎకరాల సువిశాలమైన ఆటస్థలం ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థిదశనుంచే విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించడంకోసం కళాశాలల రెడ్‌క్రాస్‌సోసైటీ, ఎన్ఎస్ఎస్ ఏర్పాటు చేసి విద్యార్థుల చేత సేవలు అందించి ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నామన్నారు. కంప్యూటర్ ల్యాబ్, ఇంటర్‌నెట్ సౌకర్యంతో పాటు కమ్యునికేషన్ సిల్క్‌ల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నామన్నారు.

పరీక్ష ఏదైనా 'బాలయేసు'దే ప్రభంజనం

జాబ్‌మేళాలో ఎంపికైనా విద్యార్థులకు అభినందిస్తున్న ప్రిన్సిపల్ బలరామిరెడ్డి

ప్రిన్సిపల్ బలరామిరెడ్డి

ప్రిన్సిపల్ బలరామిరెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

ఇంటర్...డిగ్రీ... పీజీ పరీక్షలు ఎవైనా..బాలయేసు విద్యార్థులు ప్రభజనం సృష్టిస్తున్నారు. పరీక్షలతో పాటు కళాశాలలో వివిధ కంపెనీ వారు నిర్వహిస్తున్న జాబ్ మేళాలో సైతం కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి వివిధ కంపెనీలకు ఎంపిక అవుతు జీవితంలో స్థిరపరుతున్నారు. ఈసందర్భంగా కళాశాల అధ్యక్షులు బలరామిరెడ్డి ప్రజాశక్తితో మాట్లాడుతు ఎంతో ఉన్నతాశయంతో కొండా రెడ్డి బాలయేసు విద్యా సంస్థలను స్థాపించారన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పదవ తరగతితో పాటు ఇంటర్, డిడ్రీ, పిజి పరీక్షల్లో తమ పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు మంచి మార్కులను సాధిస్తున్నారన్నారు. ఇంటర్ విద్యార్థుల కోసం ఐఐటి, ఎంసెట్, నీట్, ఐపిఇ, కె సెట్, పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎంపిసి, బైపిసి వారికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శిక్షణ అందిస్తున్నామన్నారు. ఎంఇసి, సిఇసి వారికి సిఎ ఫౌండేషన్‌తో పాటు సిపిటి, ఐపి శిక్షణ అందిస్తున్నామన్నారు. పిజి సెట్ పరీక్షల్లో తమ డిగ్రీ విద్యార్థులు ఎస్కెయు, ఎస్వియు పరిధిలో మంచి ర్యాంకులు సాధించి విశ్వవిద్యాలయాలకు ఎంపికయ్యారన్నారు. డిగ్రీ ఫలితాల్లో ఎస్కెయులో ఏ కళాశాలకు రానన్ని డిస్టెన్షన్లతో పాటు మొదటి, ద్వితీయ శ్రేణిని తమ విద్యార్థులు సాధించారన్నారు. డిగ్రీలో బిసిఎ, బిబిఎ హానర్స్, బికాం కంప్యూటర్స్, అకౌంట్స్, బిఎస్‌సిలో కంప్యూటర్ హానర్స్, జూవాలజీ హానర్స్, బయోటెక్ హానర్స్, ఫిజిక్స్ హానర్స్, మ్యాథమెటిక్స్ హానర్స్ కోర్సులు కళాశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. అత్యంత అనుభవం, అర్హత సమర్ధత, అంకిత భావం గల అధ్యాపకులచే బోధన వుందన్నారు. ఇంటర్, డిగ్రీతో పాటు పిజిలో ఎంఎస్సీ కెమిస్ట్రీ, కంప్యూటర్స్, ఎంకామ్, ఎంకామ్ ప్రొఫెషినల్ కోర్సులను అందిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థిని గుర్తించి వారికి తగ్గట్టుగా శిక్షణ ఇవ్వడంతో పాటు ఆ విద్యార్థులను గ్రేడులుగా విభజించి వెనుకబడిన విద్యార్థులను అత్యుత్తంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక అధ్యాపకులచే శిక్షణ అందిస్తున్నామన్నారు. ఐసెట్, బ్యాంకు పోటీ పరీక్షలకు ట్యాలీ కోర్సుకు లాంగ్ టర్మ్ శిక్షణ ఇచ్చి తమ విద్యార్థులను విజేత ప్రపంచంలోకి తీసుకు వెళుతున్నామన్నారు. కళాశాలలో విద్యతో పాటు వసతి గృహాన్ని ఏర్పాటు చేశామన్నారు.కళాశాల ప్రత్యేక బస్సులతో పాటు ఆర్‌టిసి బస్సు పాసు సౌకర్యాలను సైతం అందించి పట్టణ ప్రాంతంతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులందరిని వారి భవిషత్తు బంగారు బాట వేయడానికోసం అహర్నిశలు బాలయేసు కళాశాల కృషిచేస్తున్నదని పేర్కొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాన్ని నిర్భయంగా రాస్తూ.. ప్రతి అక్షరం ప్రజల పక్షాన రాస్తూ..
దినదినాభివృద్ధి చెందుతూ 45వ వసంతంలోకి అడుగుపెడుతున్న
"ప్రజాశక్తి" దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు..
45 వ వార్షికోత్సవం
శ్రీ డి.యస్.నందకుమార్
కరస్పాండెంట్,
శ్రీ పాంచజన్య శ్రీనివాసులు
ప్రెసిడెంట్
పాంచజన్య బ్రిలియంట్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, హిందూపురం

ప్రజాశక్తి కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో..
పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం వార్తలు, కథనాలు,
నిజాలను నిర్భయంగా రాస్తూ.. దినదినాభివృద్ధి చెందుతున్న "ప్రజాశక్తి"
దినపత్రిక 46వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా ప్రజాశక్తి
యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.
ప్రజాశక్తి 45 వార్షికోత్సవం
శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గారు
వైయస్సార్‌సీపీ రాయలసీమ రీజనల్ కో-ఆర్డినేటర్.
గుడ్డంపల్లి వేణురెడ్డి
వైసిపి నాయకులు, హిందూపురం
టి.ఎన్.దీపిక
వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి,
హిందూపురం

AL-AMEEN Enelish Medium High School
Reg By Govt of A.P
Rahmanthapur, Hindupur. 9346823873
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
విద్యార్థినీ విద్యార్థులకు, వారి
తల్లిదండ్రులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులందరికీ "ప్రజాశక్తి"
దినపత్రికకు, యాజమాన్యానికి,
మండల ప్రజలకు, శ్రేయోభిలాషులకు
శుభాకాంక్షలు తెలియజేస్తూ..మీ..
AL.haj S.Riyaz Ahemed
M.A., B.Ed
President/
Correspondent
AL.haj Neimathriyaz
B.Sc., B.Ed
Secretary/
Head Mistresses

S.D.G.S. COLLEGE
Naneppa Nagar, HINDUPUR. Ph: 08556-220316
Affiliated to S.K. University, Anantapur
NAAC Accredited with "B+" Grade (2nd Cycle)
COLLEGE TOPPERS 2022-23 BATCH
www.sdgschdp.org
email: sdgshdp@gmail.com
sdgsmbacollege@gmail.com
ప్రజాశక్తి 45వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
పత్రిక రంగంలో "ప్రజాశక్తి"
విశిష్టపాత్ర పోషిస్తుంది.
ప్రజాశక్తి దినపత్రిక అనేక రంగాల్లో ఉన్న
లోటుపాట్లను ఎత్తిచూపుతూ నిరంతరం
సమాజ అభివృద్ధికి పాటుపడుతూ..
ప్రజల మద్దతుతో నడవడం అభినందనీయం..
Course Offered
Intermediate
H.E.C T.M
C.E.C T.M & E.M
M.E.C T.M
M.E.C T.M & E.M
Bi.E.C T.M & E.M
Degree
B.B.A
B.Com (Computer Application)
B.Com (Genaral)
B.Sc. MPC
B.Sc. MPCS
B.Sc. MECS
B.Sc. MSCS
B.Sc. CBZ
B.A. HEP
B.A. HET
PG COURSES: M.B.A
Sri Revur Chandra Mohan, B.A. President
Sri Bysani Ram Prasad, M.B.A. Secretary & Correspondent
Sri Dasa V. Suresh, B.Com Vice President
Sri Dasa Gangadhar M.Com. Joint Secretary
Sri K. S. Nanda Kishore Treasurer

VENU VIDYA VIHAR
E.M. High School
Mukkadepet, Hindupur
PARENTS TENSION FREE SCHOOL
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం
వార్తలు, కథనాలు, నిజాలను నిర్భయంగా రాస్తూ.. దినదినాభివృద్ధి చెందుతున్న "ప్రజాశక్తి"
దినపత్రిక 45వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి,
విలేకరులకు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.
ప్రజాశక్తి 45 వార్షికోత్సవం
వేణుగోపాల్
ప్రెసిడెంట్ & కరస్పాండెంట్
మాటలు చెప్పం - చేతల్లో చూపాం
ప్రతి తల్లి తండ్రి కళ్ళల్లో ఆనందం చూశాం
వారి అభిమానాన్ని చూరగొన్నాం

క్రమశిక్షణ
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఖచ్చితత్వం అంకితభావం
రెనాల్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ)
నర్సరీ నుండి 10వ తరగతి వరకు
మక్కుడిపేట, హిందూపురం
బీబీ హాజిరా
హెడ్‌మాస్టర్
ముస్తఫా అలీఖాన్
కరస్పాండెంట్
అడ్మిషన్లు జరుగుచున్నవి.
100% ఉత్తీర్ణత

L R G NAIDU JUNIOR COLLEGE
L G BALAKRISHNAN BLOCK
సుమంత్ రామమూర్తి
విద్యాసంస్థల అధ్యక్షులు
వి. బాలసుందరం
విద్యాసంస్థల సెక్రటరీ
L.R.G. NAIDU JUNIOR. COLLEGE
L.R.G. ACADEMY
JEE (Mains + Advanced) NEET (Long Term)
KIRIKERA. HINDUPUR. PH: 08556 - 247520
సంప్రదించండి సెల్: 9440596041, 9182109419, 9492554045
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాన్ని నిర్భయంగా రాస్తూ.. ప్రతి అక్షరం ప్రజల పక్షాన రాస్తూ..
దినదినాభివృద్ధి చెందుతూ.. 45వ వసంతంలోకి అడుగుపెడుతున్న
"ప్రజాశక్తి" దినపత్రికకు శుభాకాంక్షలు తెలుపుతూ..
Inter Groups
MPC
BiPC
MEC
CEC
2004 సం॥ నుంచి ఎదురులేని ఫలితాలతో విజేతగా నిలబడి ఎంతోమంది
విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి ఉన్నత శిఖరాలకు చేర్చిన ఏకైక విద్యాసంస్థ